Published from Eluru
RNI.NO:APTEL/25/A1219

# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com




రథోత్సవంపై శ్రీ ప్రసన్న వెంకటేశ్వరుడి అభయం

ఏలూరు
ELURU

| సంపుటి:01 | సంచిక:158 | ఆదివారం | జూన్ 15, 2025 | ఎడిటర్:రామమోహన్ రెడ్డి అంకిరెడ్డిపల్లి | పేజీలు :8 | వెల:రూ 3/- |
|---|---|---|---|---|---|---|
| Vol.No.01 | Issue No.158 | Sunday | 15 June 2025 | Editor: Ankireddypalle Ramamohan Reddy | Pages 8 | Rs 3\- |

published from Vijayawada,Kakinada, Ananthapuramu, Kadapa, Eluru Circulated at AndhraPradesh & Telangana




## విజయవాడ ప్రెస్ క్లబ్ పై ఇరు పక్షాలు కలసి మాట్లాడుకోవాలి

### త్వరలో ఇరుపక్షాలను పిలుస్తా
### సమాచార శాఖా మంత్రి కొలుసు పార్థసారథి

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:

విజయవాడ ప్రెస్ క్లబ్ ను అందరి ప్రెస్ క్లబ్ గా మార్చేందుకు న్యాయపోరాటం చేస్తున్న విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి ఆధ్వర్యంలో సమాచార శాఖ మంత్రి పార్థ సారథిని కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయవాడ ప్రెస్ క్లబ్ విషయంపై ఇరుపక్షాల కూర్చోని మాట్లాడుకోవాలని అందుకు మేము ఇరుపక్ష లను పిలుస్తామని అన్నారు. జర్నలిస్టులందరు కలసి ఉండాలని అన్నారు జర్నలిస్టు సంక్షేమ కోసం తమ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందన్నారు.

ప్రెస్ క్లబ్ అందరిది అయితే విజయవాడ జర్నలిస్టులకు మేలు జరుగుతుందని, సమర్థమంతమైన నాయకత్వంలో జర్నలిస్టులకు భద్రత, సంక్షేమం ఏర్పడుతుందని విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి సభ్యులు మంత్రికి వివరించారు.అందుకు స్పందించిన మంత్రి ఇరుపక్షాలను పిలవాల్సిందిగా అడిషనల్ సెక్రెటరీ అనిత కు ఆదేశాలు జారి చేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ ప్రెస్ క్లబ్ సాధనా సమితి సభ్యులు వీర్ల శ్రీరామ్ యాదవ్,కూర్మ ప్రసాద్ బాబు,కే.నమ్మయ్య,ఎ.వి.వి.శ్రీనివాసరావు,మండవెల్లి మహేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు



### ఆరోపణలు వస్తే తక్షణ విచారణ...
### 'జీరో కరెప్షన్ ఏపీ' లక్ష్యం

# అవినీతిని సహించేది లేదు...
# రుజువైతే చర్యలు తప్పవు

-10 ముఖ్యమైన ప్రజా సమస్యలపై దృష్టి పెట్టి పరిష్కరించండి
-ఐవీఆర్ఎస్ ప్రజాభిప్రాయ సేకరణపై సమీక్షలో సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-
ఏ శాఖలో, ఎక్కడ, ఎవరు అవినీతికి పాల్పడినా సహించేది లేదని... జీరో కరెప్షన్ దిశగా రాష్ట్రంలో పాలనా వ్యవస్థను నిర్మించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఎక్కడ అవినీతి జరుగుతుందో అక్కడ ప్రధానంగా దృష్టి పెట్టి విచారణ జరపాలని... అవినీతి రుజువైతే తక్షణం చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఏడాది పాలనపై ప్రజల నుంచి... వివిధ ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలపై వ్యక్తమైన అభిప్రాయాలపై శనివారం ఉండవల్లి లోని క్యాంపు

మిగతా 2లో



### జగన్ కు మంత్రి సవిత సవాల్
### ఇంట్లో అందరి పిల్లలకూ 'తల్లికి వందనం' వర్తింపు
### తల్లిదండ్రుల్లో ఆనందోత్సాహం
### గత ప్రభుత్వం కంటే అదనంగా రూ.4,551 కోట్లు కేటాయింపు

# మంత్రి లోకేశ్ పై ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా..
# నిరూపించకుంటే నువ్వు చెయ్

ప్రజాభూమిప్రతినిధి,మంగళగిరి/అమరావతి :
తల్లికి వందనం పథకం అమలుతో పేద విద్యార్థుల ఇళ్లలో ఆనందం వ్యక్తమవుతోందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళిశాఖ మంత్రి ఎస్.సవి తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంతో, జగన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులకే ఓర్వలేకపోతున్నారని, మంత్రి నారా లోకేశ్ పై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. మంత్రి లోకేశ్ పై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి పదవితో పాటు ఎమ్మెల్యే పదవికి కూడా రాజీనామా చేస్తానని, లేకుంటే పులివెందుల ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తారా..? అని జగన్ ను మంత్రి సవిత సవాల్ విసిరారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు.

మిగతా 2లో

### పథకం అమలుతో ఓర్వలేకపోతున్న వైసీపీ నాయకులు
### తప్పుడు ఆరోపణలతో విషం కక్కుతున్న జగన్ అండ్ కో
### టీడీపీ ప్రభుత్వాలతోనే విద్యకు ప్రాధాన్యం
### మంత్రి సవిత

## ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు.. 78 మంది మృతి

ఇరాన్‌పై ఇజ్రాయెల్ భీకర దాడులు చేస్తోంది. 24 గంటల్లో వరుసగా రెండు సార్లు దాడులకు పాల్పడింది. శుక్రవారం జరిపిన దాడుల్లో ఇరాన్ కీలక నేతలంతా హతమయ్యారు. ఇక తాజాగా శనివారం మరొకసారి ఇజ్రాయెల్ దాడులకు పాల్పడింది. ఈ ఘటనలో 78 మంది మృతి చెందారని ఇరాన్ ఐక్యరాజ్యసమితి రాయబారి అమీర్ సయీద్ తెలిపారు.

320 మందికి పైగా గాయపడ్డారని పేర్కొన్నారు. మృతుల్లో ఎక్కువ మంది పౌరులు, మహిళలు, చిన్న పిల్లలు ఉన్నారని చెప్పారు. ఇజ్రాయెల్.. ఇరాన్‌లోని సైనిక ప్రదేశాలను లక్ష్యంగా చేసుకుని దాడులు చేస్తోందని తెలిపారు.



## ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు 85 శాతం అమలు చేసాం

### ఈ నెలలోనే అన్నదాత సుఖీభవ అందిస్తున్నాం
### ఇంట్లో ఎంత మంది పిల్లలు ఉన్నా తల్లికి వందనం అందిస్తున్నాం
### అన్ని పథకాల కింద యావరేజ్ గా ప్రతి కుటుంబానికి రూ. 1,04,000 అందించాం
### కొలుసు పార్థసారథి, గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి

ప్రజాభూమిప్రతినిధి,విజయవాడ:

ఏడాది కాలంలో సూపర్ సిక్స్ లో హామీలను 85 శాతం వరకు అమలు పూర్తి చేశామని గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు. బందరు రోడ్డులో మంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో గృహ నిర్మాణ, సమాచార, పౌరసంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి మాట్లాడుతూ కూటమి సర్కార్ ఏడాది పాలనలో మాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలన్నారు. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా ముందుకు తీసుకెళ్లుతున్నామన్నారు. గత ప్రభుత్వం వారసత్వంగా 10 లక్షల కోట్ల అప్పుల గంప మాకు అందించిందని, అయినా వెనక్కి తగ్గకుండా అభివృద్ధి,

మిగతా 2లో

## రైతులను పరామర్శించేందుకు వెళుతుంటే రాళ్ల దాడా..?: జగన్

ప్రజాభూమిప్రతినిధి, తాడేపల్లి:-



రాష్ట్రంలో అన్యాయానికి గురవుతున్న రైతులను ప రామ ర్శించేందుకు వెళుతుంటే రాళ్ల దాడి చేయించారని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్ర విమర్శలు చేశారు. ఈ మేరకు ఈరోజు ఏపీ ముఖ్య మంత్రి చంద్రబాబును ఉద్దేశించి జగన్ ట్వీట్ చేశారు. పొగాకు పంట కు కనీస మద్దతు ధరలు లభించక రైతులు అన్యాయానికి గురవుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ క్రమంలో ప్రకాశం జిల్లాలోని పొదిలిలో రైతులను పరామర్శించి భరోసా చెప్పేందుకే తాను అక్కడికి వెళ్లానని జగన్ తెలిపారు.తన పర్యటనకు సంఘీభావంగా దాదాపు 40 వేల మంది రైతులు, ప్రజలు తరలి వచ్చారని జగన్ తెలిపారు. అయితే, తాము వెళ్తున్న మార్గంలో 40 మంది టీడీపీ కార్యకర్తలను పెట్టి, వారితో రాళ్లు విసిరి గలాటా చేయించారని ఆరోపించారు. ఈ రాళ్ల దాడి వెనకున్న పన్నాగాన్ని అర్థం చేసుకున్న ప్రజలు, రైతులు అత్యంత సంయమనంతో వ్యవహరించారని చెప్పారు. రాళ్ల దెబ్బలు తిన్న వైసీపీ కార్యకర్తలు, రైతులపైనే పోలీసు కేసులు బనాయించడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు.

మిగతా 2లో

## బ్లాక్ బాక్స్ విశ్లేషణ తర్వాత అన్ని విషయాలు తెలుస్తాయ్: రామ్మోహన్‌నాయుడు

న్యూఢిల్లీ:అహ్మదాబాద్ విమాన ప్రమాద ఘటనను కేంద్రప్రభుత్వం తీవ్రంగా పరిగణిస్తోందని పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయు డు తెలిపారు. ప్రమాద ఘటనపై దర్యాప్తునకు ఐదుగురు సభ్యులతో ఓ కమిటీని



ఏర్పాటు చేసినట్లు చెప్పారు. అవసరమైతే మరికొంత మంది సభ్యులనూ చేరుస్తామన్నారు. ఢిల్లీలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.బ్లాక్ బాక్స్ విశ్లేషణ తర్వాత అన్ని విషయాలు తెలుస్తాయని మంత్రి పేర్కొన్నారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి ఆధ్వర్యంలో మరో కమిటీని ఏర్పాటు చేసినట్లు చెప్పారు. వివిధ రంగాల నిపుణులతో ఏర్పాటు చేసిన ఉన్నత స్థాయి కమిటీ 3నెలల్లో నివేదిక ఇస్తుందని వెల్లడించారు. భారత విమాన సముదాయంలో ఉన్న బోయింగ్ డ్రీమ్ లైనర్ 787 సిరీస్ విమానాల పరిశీలనను పొడిగించాలని డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ సివిల్ ఏవియేషన్ (DGCA) ఉత్తర్వులు జారీ చేసిందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. దాదాపు ఎనిమిది బోయింగ్ 787 సిరీస్ విమానాలను ఇప్పటికే పరిశీలించి, తక్షణ అత్యవసరంగా తనిఖీ చేశామని పేర్కొన్నారు.

'డీఎన్ఏ పరీక్ష తర్వాత కుటుంబ సభ్యులకు మృతదేహాలు'

విమాన ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు అన్ని విధాలుగా సహాయం చేసే ప్రక్రియను సులభతరం చేయాలని ఎయిర్ ఇండియాకు సూచించామని కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. డీఎన్ఏ పరీక్ష తర్వాత మృతదేహాలను సంబంధిత కుటుంబాలకు అందజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ త్వరలో పూర్తవుతుందని ఆశిస్తున్నామన్నారు. ప్రాణాలు కోల్పోయిన వ్యక్తుల కథనాలు చాలా హృదయ విదారకంగా ఉన్నాయని విచారం వ్యక్తం చేశారు.

మిగతా 2లో

ప్రజాభూమి

## బ్లాక్ బాక్స్ విశ్లేషణ తర్వాత అన్ని విషయాలు తెలుస్తాయ్

మొదటిపేజీ తరువాయి

"అహ్మదాబాద్ విమాన ప్రమాదం కూలిన ఘటనలో 241 మంది మృతి చెందడం యావత్ దేశాన్ని కుదిపేసింది. గత రెండు రోజులు చాలా కష్టంగా గడిచాయి. ఈ దుర్ఘటనలో తమ ప్రియమైన వారిని కోల్పోయిన కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతి. నేను కూడా వ్యక్తిగతంగా నా తండ్రిని రోడ్డు ప్రమాదంలో కోల్పోయాను. కాబట్టి కొంతవరకు విమాన ప్రమాద మృతుల కుటుంబ సభ్యులు అనుభవిస్తున్న బాధ, వేదనను నేను అర్థం చేసుకోగలను. సంఘటన గురించి తెలిసిన వెంటనే షాకయ్యాను. వెంటనే వ్యక్తిగతంగా ఘటనాస్థలికి చేరుకున్నాను. అప్పటికే గుజరాత్ ప్రభుత్వం సహాయక చర్యలు చేస్తోంది. శిథిలాల నుంచి బ్లాక్ బాక్స్ ను తిరిగి పొందడం దర్యాప్తు ప్రక్రియకు కీలకం." అని రామ్మోహన్ నాయుడు అభిప్రాయం వ్యక్తం చేశారు.విమానాల ప్రమాదాలను పరిశీలించడానికి ప్రత్యేకంగా ఏర్పడిన ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేపడుతోందని రామ్మోహన్ నాయడు తెలిపారు. ఏఏఐబీ ద్వారా జరుగుతున్న సాంకేతిక దర్యాప్తు నుంచి ఒక ముఖ్యమైన పురోగతి ఏంటంటే, శుక్రవారం సాయంత్రం 5 గంటలకు బ్లాక్ బాక్స్ ను ఘటనాస్థలి నుంచి స్వాధీనం చేసుకోవడమేనన్నారు.

# సంపాదకీయం

## మళ్లీ రణరంగమైన పశ్చిమాసియా



ఆగర్భ శత్రువులైన ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య రాజుకున్న పోరుతో పశ్చిమాసియా మరోసారి భగ్గుమంటోంది. ఇటీవల ఇరాన్‌తో అమెరికా జరిపిన అణుచర్చలు విఫలం కావడంతో ఈ అవకాశాన్ని అందిపుచ్చుకుని ఇజ్రాయెల్ అమెరికా దన్నుతో దాడులు మొదలు పెట్టింది. గురువారం అర్ధరాత్రి నుంచి ఇరాన్ లోని అణుకేంద్రాలతోపాటు సైనిక స్థావరాలను లక్షంగా చేసుకుని క్షిపణులు కురిపిస్తోంది. అతిపెద్ద నతాంజ్ అణుశుద్ధి కేంద్రం తీవ్రంగా దెబ్బతింది. ఇరాన్ పారామిలిటరీ రెవల్యూషనరీ గార్డ్ చీఫ్ సలామీ, ఆర్మీ చీఫ్ మహమ్మద్‌బాఘేరీ, ఖాత్ అల్ అన్‌బియా హెడ్‌క్వార్టర్స్ చీఫ్ అలి రషీద్, ఇరాన్ సుప్రీం లీడర్ సలహాదారు అలాషంఖాని సహా ఆరుగురు అణుశాస్త్రవేత్తలు, పలువురు కీలక వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఇరాన్ రాజధాని టెహ్రాన్‌లో అత్యయిక స్థితిని ప్రకటించగా, ఇజ్రాయెల్ దేశమంతా అత్యవసర పరిస్థితిని ప్రకటించింది.ఇరాన్ కూడా కొన్నిగంటల్లోనే ఇజ్రాయెల్‌పై వందకు పైగా డ్రోన్లతో దాడి చేసింది. వాటిని కూల్చివేసినట్టు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఇరాన్ అణుకార్యక్రమానికి గుండెకాయ వంటి ప్రదేశాన్ని ధ్వంసం చేశామని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు వెల్లడించగా, ఈ దాడులకు ప్రతీకార చర్య తీవ్రంగా ఉంటుందని ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ హెచ్చరించారు. ఎప్పుడూ లేని విధంగా నివాస ప్రాంతాలపై దాడి చేయడం ద్వారా ఇజ్రాయెల్ తమ దుష్టబుద్ధిని చాటుకుందని ఆగ్రహించారు. దాడులతో విపరీత పరిణామాలే తప్ప సాధించేదేమీ లేదని, ఇకనైనా అమెరికాతో అణు ఒప్పందం కుదుర్చుకోవాలని అమెరికా అధ్యక్షుడు ట్రంప్ హెచ్చరించారు. పరిస్థితి చేయిదాటక ముందే తమతో చర్చలు జరపాలని స్పష్టం చేశారు. తాను చెప్పినట్టు చేస్తే ఇక మరణాలు, విధ్వంసాలు ఉండవన్నారు. తమతో ఒప్పందం కుదుర్చుకోవడానికి ఇరాన్‌కు ఒక అవకాశం తర్వాత మరో అవకాశం ఇస్తూ వచ్చామన్నారు.ప్రపంచంలోనే ఎక్కడా లేని అత్యుత్తమ, అత్యంత ప్రాణాంతకమైన సైనిక పరికరాలను అమెరికా తయారు చేస్తోందని, అందులో అనేకం ఇజ్రాయెల్ వద్ద ఉన్నాయని తెలిపారు. వాటిని ఎలా ఉపయోగించాలో కూడా ఆ దేశానికి తెలుసని, తరువాత పరిస్థితి తాను ఊహించిన దానికంటే దారుణంగా ఉంటుందని హెచ్చరించారు. అంటే ఒక విధంగా ఇజ్రాయెల్ దాడికి అమెరికా పూర్తిగా సమర్థిస్తున్నట్టే. ఇజ్రాయెల్ దాడులను సౌదీ అరేబియా తీవ్రంగా ఖండించింది. ఇవి ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, భద్రతను బలహీనపరుస్తాయని ఆగ్రహించింది. ఈ దాడులతో ఇజ్రాయెల్ అంతర్జాతీయ చట్టాలు, నిబంధనలను ఉల్లంఘించిందని తీవ్రంగా విమర్శించింది. ఇజ్రాయెల్ ఇరాన్ దేశాలకు చిరకాల మిత్రదేశంగా ఉన్న భారత్ ఈ దాడులకు తీవ్రంగా స్పందించింది. ఉద్రిక్తతలు మరింత తీవ్రతరం కాకుండా, దౌత్యమార్గాల ద్వారా సమస్యను పరిష్కరించుకోవాలని భారత్ సూచించింది.ఇరుదేశాల మధ్య సయోధ్య కుదిర్చేందుకు సాయం చేస్తామని చెప్పింది. ఇజ్రాయెల్ వైమానిక దాడులతో పశ్చిమాసియా మళ్లీ ఉద్రిక్తంగా మారడంతో ఈ రెండు దేశాల్లో నివసిస్తున్న భారత పౌరులను ఉద్దేశించి అక్కడి మన ఎంబసీలు అడ్వైజరీలు జారీ చేశాయి. ఎవరూ అనవసర ప్రయాణాలు చేయొద్దని, సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించాయి. స్థానిక అధికారులు చెప్పే భద్రతా ప్రమాణాలను పాటించాలని, ఎంబసీల సోషల్ మీడియా ఖాతాలను అనుసరించి తాజా సమాచాతెలుసుకోవాలని పేర్కొన్నాయి. అత్యవసర పరిస్థితుల్లో సురక్షిత శిబిరాలకు చేరుకొనేందుకు సిద్ధంగా ఉండాలని సూచించాయి. ఇరాన్ గత కొన్నేళ్లుగా భారీ ఎత్తున యురేనియం నిల్వలు చేస్తున్నట్టు బయటపడింది. 2003 వరకు ఇరాన్ రహస్య అణ్వాయుధాలను అభివృద్ధి చేసిందని పాశ్చాత్య దేశాలు నిరూపిస్తున్నాయి.అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక నిబంధనలను ఇరాన్ ఉల్లంఘిస్తోందని ఐక్యరాజ్యసమితికి చెందిన ఇంటర్నేషనల్ అటామిక్ ఎనర్జీ ఏజెన్సీ (ఐఎఇఎ) బోర్డు గుర్తించింది. ఈ విధమైన ప్రకటన ఐఎఇఐ చేయడం గత ఇరవై ఏళ్లలో ఇదే తొలిసారి. ఈ మేరకు ఫ్రాన్స్ ప్రవేశపెట్టిన తీర్మానానికి బ్రిటన్, జర్మనీ, అమెరికా దేశాలతోపాటు ఐఎఇఏ బోర్డు గవర్నర్లు ఆమోదం తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రపంచ దేశాల హెచ్చరికలను బేఖాతరు చేస్తూ ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ దాడులు మొదలు పెట్టింది. ఈ పరిస్థితి భారత్‌లో స్టాక్ మార్కెట్‌పై తీవ్ర ప్రభావం చూపించింది. శుక్రవారం భారీ నష్టాలతో ప్రారంభమైన సూచీలు అలాగే కొనసాగుతున్నాయి.ప్రారంభంలోనే సెన్సెక్స్ 1000 పాయింట్లకు పైగా నష్టపోయింది. నిఫ్టీ 24,600 దిగువకు చేరింది. అంతర్జాతీయ మార్కెట్‌లో చమురు ధరలు 12 శాతం పెరిగాయి.వెస్ట్ టెక్సాస్ ఇంటర్మీడియట్ బ్యారెల్ 12.6 శాతం పెరిగి 76.61 డాలర్లకు చేరుకోగా, బ్రెంట్ నార్త్ సీ క్రూడ్ 12.2 శాతం పెరిగి 77.77 డాలర్లకు చేరింది. చమురు ధరలు పెరగడమే కాకుండా చమురు సరఫరాకు కూడా అంతరాయం ఏర్పడవచ్చనే ఆందోళనలు పెరిగాయి. దీంతో చమురు రంగ షేర్లు ఒత్తిడికి లోనవుతున్నాయి. భారత్ పెట్రోలియం కార్పొరేషన్ షేర్లు 6.1 శాతం తగ్గి రూ. 299.20 వద్ద ట్రేడవుతున్నాయి. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ షేర్లు 3.9 శాతం, హిందుస్థాన్ పెట్రోలియం కార్పొరేషన్ షేర్లు 5.3 శాతం నష్టపోయాయి. ఒమన్ ఇరాన్ సముద్ర మార్గంలో హర్మోజ్ జలసంధి ద్వారా సౌదీ అరేబియా, యుఎఇ, కువైట్, ఖతార్, ఇరాక్, ఇరాన్ దేశాల నుంచి వివిధ దేశాలకు రోజుకు 2.1 కోట్ల (21 మిలియన్ ) బ్యారెళ్ల చమురు ఎగుమతి అవుతుంది. ప్రపంచ వ్యాప్తంగా రోజువారీ వినియోగంలో ఇది 21 శాతం ఇక్కడి నుంచే సరఫరా అవుతోంది.

# అవినీతిని సహించేది లేదు... రుజువైతే చర్యలు తప్పవు

మొదటిపేజీ తరువాయి

కార్యాలయంలో ముఖ్యమంత్రి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది కాలంలో కూటమి ప్రభుత్వంపై అత్యధిక స్థాయిలో సంతృప్తి వ్యక్తమైనట్టు ఐవీఆర్ఎస్, సీఎస్‌డీఎస్ ప్రజాభిప్రాయ సేకరణలో వెల్లడైందని... అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ప్రజాభిప్రాయ సేకరణపై టెక్నికల్ ఆడిటింగ్ జరపాలని... సమస్యలు ఉన్న చోట సంతృప్తి పెంచేలా చూడాలని ముఖ్యమంత్రి అన్నారు. సంక్షేమం, ఉద్యోగాలకల్పన, రహదారులు వంటి 10 ముఖ్యమైన ప్రజా సమస్యలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చి... వాటి పరిష్కారానికి కృషి చేయాలని చెప్పారు. వర్క్ ఫ్రమ్ హోమ్, పెట్టుబడుల రాక, నైపుణ్య శిక్షణతో ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయో తెలియజేయాలన్నారు. 175 నియోజకవర్గాల్లో జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు, ఆగస్ట్ 15 కల్లా అన్ని సేవలను వాట్సప్ గవర్నెన్స్ మన మిత్ర కింద అందించాలని స్పష్టం చేశారు. మరోవైపు...వికలాంగులు, వృద్ధులకు రేషన్ సరుకులు ఇంటికి తీసుకువెళ్లి అందించండ మరింత మెరుగ్గా జరిగేలా ఆలోచన చేయాలన్నారు. చౌకధరల దుకాణాలను పెంచడం, నగదు... లేదంటే కూపన్లు ఇవ్వడం వంటి ప్రత్యామ్నాయాలపై లబ్ధిదారుల అభిప్రాయాలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. అలాగే ఉచిత ఇసుక విధానం అమలులో...ఇసుక లేని చోట్ల సంతృప్తి, ఇసుక ఉన్న చోట అసంతృప్తి ఉండటంపై ప్రాంతాల వారీగా అధ్యయనం చేయాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు.

ప్రజాభిప్రాయం ఇలా : పింఛన్ల పింపిణీ : అవినీతి లేదని 85 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 87.8 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 83.9 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా అభిప్రాయం వ్యక్తం చేశారు. సీఎస్‌డీఎస్ ఫీల్డ్ సర్వేలో లబ్ధిదారులను నేరుగా కలిసి ప్రశ్నించగా...పింఛన్ల పింపిణీలో అవినీతి లేదని 93.9 శాతం మంది, ఇంటిదగ్గరే ఇస్తున్నారని 93.3 శాతం, ఉద్యోగుల ప్రవర్తన బావుందని 73.3 శాతం మంది-పర్వాలేదు అని 23.1 శాతం మంది చెప్పారు.

అన్న క్యాంటీన్లు : పరిశుభ్రంగా ఉన్నాయని 80.5 శాతం, ఆహారం నాణ్యత బావుందని 79.3 శాతం, సమయపాలన పాటిస్తున్నారని 80.8 శాతం మంది ఐవీఆర్ఎస్ ద్వారా చెప్పారు. ఆస్పత్రి సేవలు : క్వాలిటీ చెకప్‌పై 68.4 శాతం, రక్త పరీక్షలపై 55 శాతం, ఉచిత మందుల పంపిణీపై 65.5 శాతం, సిబ్బంది ప్రవర్తనపై 71.3 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. మున్సిపల్ సేవలు : రోజూ చెత్త సేకరణపై 68.1 శాతం, 24 గంటల్లో చెత్త డంప్ తరలింపుపై 57 శాతం సంతృప్తి చెందారు. ఆలయాలు : సౌకర్యాలకు సంబంధించి 68 శాతం దర్శనం బావుందని, 63.6 శాతం సౌకర్యాలు బావున్నాయని, 77.7 శాతం ప్రసాదం నాణ్యత బావున్నాయని భక్తులు చెప్పారు.

ఏపీఎస్ఆర్టీసీ : శుభ్రత, సీటింగ్ విషయంలో 53.4 శాతం, నీటి సౌకర్యం 45.2 శాతం, టాయిలెట్స్‌పై 56 శాతం, బస్సు సమయం-రూట్ వివరాలపై 61.5 శాతం, 69 శాతం మంది బస్సులు సమయానికి బయల్దేరుతున్నాయని, 69.7 శాతం సమయానికి చేరుకుంటున్నామని, 72.4 శాతం సిబ్బంది ప్రవర్తన బావుందని, 69.7 శాతం రక్షణ కలిగి ఉన్నాయని చెప్పారు. దీపం-2 : ఎక్కువ డబ్బు వసూళ్లు చేయడం లేదని 62.8 శాతం చెప్పారు. రేషన్ : నెలనెలా రేషన్ సరుకులు తీసుకుంటున్నామని 75.1 శాతం, నాణ్యత బావుందని 73.8 శాతం చెప్పారు. ఎరువులు : లభ్యత ఉందని 60.9 శాతం మంది రైతులు చెప్పారు. విత్తనాలు : సమయానికి విత్తనాల సరఫరా జరిగిందని 63 శాతం చెప్పారు. గంజా, డ్రగ్స్ : తమ ప్రాంతంలో డ్రగ్స్ సంబంధిత సమస్య ఉందని 27.4 శాతం, పోలీసులు స్పందిస్తున్నారని 54.5 శాతం మంది చెప్పారు.

మహిళలపై హింస : పబ్లిక్ ప్రాంతాల్లో వేధింపులు ఉన్నాయని 27.8 శాతం, పోలీసుల స్పందన బావుందని 59.5 శాతం, పోలీసులు చర్యలు తీసుకుంటున్నారని 56.3 శాతం మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.రిజిస్ట్రేషన్ సేవలు : స్లాట్ బుకింగ్ ప్రాసెస్‌పై 63.4 శాతం సంతృప్తి వ్యక్తం చేయగా, అవినీతి లేదని 62.3 శాతం మంది చెప్పారు. ఇసుక : రిజిస్ట్రేషన్ ప్రాసెస్‌పై 70.6 శాతం, లభ్యతపై 67.5 శాతం, ధర పైన 61.1 శాతం సంతృప్తి వ్యక్తం చేశారు. రెవెన్యూ సేవలు : ఎఫ్ లైన్‌పై ఎక్కువ డబ్బులు వసూళ్లు చేయడం లేదని 77.4 శాతం, పాస్‌బుక్ సర్వేలో ఎక్కువ మొత్తం తీసుకోలేదని 75.1 శాతం చెప్పారు. ఎలక్ట్రిసిటీ : నిరంతరాయంగా విద్యుత్ సరఫరా అవుతోందని 61.6 శాతం చెప్పారు. పంచాయతీ సేవలు : ఇంటింటికీ చెత్త సేకరణ జరుగుతోందని 56.7 శాతం చెప్పారు.ఎన్టీఆర్ వైద్య సేవ : అడ్మిషన్లపై 86.2 శాతం, సేవలపై 81.3 శాతం, ఆరోగ్య మిత్ర సాయంపై 82.4 శాతం మంది సంతృప్తి వ్యక్త చేయగా... అవినీతి లేదని 78.5 శాతం అన్నారు.

# మంత్రి లోకేశ్ పై ఆరోపణలు నిరూపిస్తే రాజీనామా చేస్తా..

మొదటిపేజీ తరువాయి

సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ముఖ్యమైన తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించిందన్నారు. ముందుగానే చెప్పిన విధంగా పాఠశాలలు ప్రారంభం రోజున ఈ పథకానికి సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఈ పథకం వర్తింపజేశామన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా తల్లికి వందనం పథకం కింద అర్హులైన 67,27,164 మంది విద్యార్థులను గుర్తించామన్నారు. వారందరికీ రూ.10,091 కోట్లు వెచ్చించామన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.13 వేల చొప్పున రూ.8,745 కోట్లను నేరుగా వారి తల్లుల ఖాతాలో జమచేశామన్నారు. మిగిలిన రూ.2 వేలు చొప్పున రూ. రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి కేటాయించామన్నారు.తల్లిదండ్రుల్లో ఆనందోత్సాహంఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని మంత్రి సవిత వెల్లడించారు. ఒకరుంటే రూ.13 వేలు, ఇద్దరుంటే రూ.26 వేలు, ముగ్గురుంటే రూ.39 వేలు, నలుగురుంటే రూ.52 వేలు, అయిదుగురుంటే రూ.65 వేలు తల్లుల ఖాతాలో జమ చేశామన్నారు. సత్య సాయి జిల్లా పెనుకొండ నియోజకవర్గం పరిగి పట్టణానికి చెందిన అంజనప్ప, ఈశ్వరమ్మ దంపతులకు అయిదురు సంతానం ఉంటే, వారందరికీ కలిపి రూ.65 వేల జమయ్యాయని తెలిపారు. అదే జిల్లా రొద్దం గ్రామానికి చెందిన ఒకే కుటుంబంలో నలుగురు విద్యార్థులకు రూ.52 వేలు జమయ్యాంటూ ఓ పత్రికలో వచ్చిన కథనాన్ని చూపారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే వారందరికీ తల్లికి వందనం పథకం కింద డబ్బులు జమ కావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తంచేస్తున్నారన్నారు. ఫోన్లు చేసి సీఎం చంద్రబాబుకు, మంత్రి లోకేశ్ కు ధన్యవాదాలు చెబుతున్నారని మంత్రి సవిత తెలిపారు. వైసీపీ కంటే అదనంగా రూ.4,551కోట్లు కేటాయింపుతల్లి ప్రేమకు జగన్ పరిమితి పెడితే, తమ ప్రభుత్వం తల్లి ప్రేమకు హద్దుల్లేకుండా తల్లికి వందనం పథకం అమలు చేస్తోందని మంత్రి సవిత వెల్లడించారు. 2019 ఎన్నికల్లో ఇద్దరు పిల్లలకు అమ్మఒడి పథకం అందజేస్తామని జగన్ రెడ్డి హామీ ఇచ్చి, మాటతప్పారని మండిపడ్డారు. ఇంట్లో ఇద్దరకు ముగ్గురు పిల్లులున్నా కేవలం ఒకరికి మాత్రమే అమ్మఒడి పథకం కింద రూ.13 వేలు అందజేశారన్నారు. 2022-23లో 42,61,965 మంది విద్యార్థులకు మాత్రమే అమ్మఒడి పథకం కింద వర్తింపజేశారన్నారు. వారందరకీ అప్పట్లో రూ.5,540 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు.

వైసీపీ ప్రభుత్వం కంటే కూటమి ప్రభుత్వంలో అదనంగా 24,65,199 మంది విద్యార్థులకు తల్లికి వందనం పథకం వర్తింప జేశామన్నారు. గత ప్రభుత్వం కంటే అదనంగా రూ.4,551 కోట్లు కేటాయించామన్నారు. టీడీపీతోనే విద్యకు ప్రాధాన్యంరాష్ట్రంలో విద్యా వ్యవస్థ అభివృద్ధికి టీడీపీ ప్రభుత్వాలే వెన్నుదన్నుగా నిలుస్తున్నాయని మంత్రి సవిత గుర్తు చేశారు. తల్లికి వందనం పథకంతో పాటు పాఠశాలల ప్రారంభం రోజున డాక్టర్ సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యా మిత్ర పథకం కింద విద్యార్థులకు కిట్లు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఒక్కో కిట్టు విలువ రూ.2,279లని, ఆ కిట్టులో పాఠ్య పుస్తకాలు, వర్క్, నోట్‌బుక్‌లు, ఆక్స్‌ఫర్డ్ డిక్షనరీ, 3 జతల యూనిఫారం, బ్యాగ్, బూట్లు, 2 జతల సాక్సులు, బెల్ట్ ఉన్నాయని తెలిపారు. విద్యార్థులకు కడుపు నింపడమే కాదు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం పెడుతున్నామన్నారు. పిల్లలు కూడా సంతోషంగా భోజనం చేస్తున్నారన్నారు. గత వైసీపీ హయాంలో పాఠశాలలు, వసతి గృహాలకు, గోదాముల్లో ఎక్కువ రోజులు నిల్వ ఉన్న ముతక బియ్యాన్ని సరఫరా చేశారని తెలిపారు. ఇంటర్ విద్యార్థులకు డొక్కా సీతమ్మ పేరుతో మధ్యాహ్న భోజనం పథకం అమలుచేస్తున్నామన్నారు. 2014-19లోనూ ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేశామని, జగన్ రెడ్డి ఆ పథకాన్ని నిలిపేసిన విషయాన్ని మంత్రి సవిత గుర్తు చేశారు. లోకేశ్ పై తప్పుడు ఆరోపణలు మానుకో...తల్లికి వందనం పథకం అమలుతో జగన్ రెడ్డి మైండ్ బ్లాక్ అయ్యిందని, దీంతో లేనిపోని ఆరోపణలు చేస్తున్నాడని మంత్రి సవిత మండిపడ్డారు. తల్లికి వందనం పథకంలోని రూ.2 వేలు మంత్రి లోకేశ్ జేబులోకి వెళ్లాయని తప్పుడు ఆరోపణలు చేయడంపై ఆమె తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేశారు.

గతంలో మీరు చేసిన అవినీతిని మంత్రి లోకేశ్ పైకి నెట్టడం సరికాదన్నారు. మంత్రి లోకేశ్ పై చేసిన ఆరోపణలు నిరూపిస్తే తాను మంత్రి, ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేస్తానని, లేకుంటే పులివెందుల ఎమ్మెల్యే పదవి రాజీనామా చేస్తావా.. అని జగన్ కు మంత్రి సవాల్ విసిరారు. అబద్ధాలు, తప్పుడు ప్రచారాలు, సానుభూతి పునాదుల మీదే జగన్ రాజకీయ జీవితాన్ని నిర్మించుకుంటున్నాడన్నారు.

మెగా డీఎస్సీని అడ్డుకోడానికి జగన్ కుట్రమహిళలంటే జగన్ కు గౌరవం లేదని, తల్లిని, చెల్లెళ్లను, రాష్ట్రంలో ఆడ బిడ్డలను ఏడిపిస్తున్నాడని మంత్రి సవిత ఆగ్రహం వ్యక్తంచేశారు. మృతదేహాల దగ్గరికి వెళ్లి నవ్వుతాడని, రాష్ట్రంలో సీఎం చంద్రబాబు చేస్తున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని చూసి కుళ్లి కుళ్లి ఏడుస్తున్నాడని అన్నారు. కూటమి ప్రభుత్వం టీచర్ పోస్టుల భర్తీకి నిర్వహిస్తున్న మెగా డీఎస్సీని అడ్డుకోడానికి జగన్ కుట్రపన్నాడన్నారు. డీఎస్సీని అడ్డుకోడానికి 24 కేసులు వేశారన్నారు. చివరికి సుప్రీం కోర్టులో కూడా కేసు వేస్తే, దేశ అత్యున్నత న్యాయస్థానం మొట్టికాయలు వేసిందని తెలిపారు. ప్రజలు గట్టి గుణపాఠం చెప్పినా జగన్ రెడ్డికి బుద్ధి రాలేదని మంత్రి సవిత ఎద్దేవా చేశారు.

## ప్రభుత్వం సూపర్ సిక్స్ హామీలు 85 శాతం అమలు చేసాం

మొదటిపేజీ తరువాయి

సంక్షేమ పథకాలను మా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ లు హామీ ఇచ్చిన ప్రకారం సూపర్ సిక్స్ పథకాలు ఏడాది పాలనలో 85 శాతం అమలు చేసారన్నారు. ఇది మా ముఖ్యమంత్రి చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. విజన్ 2047 లక్ష్యానికి అనుగుణంగా మా ప్రభుత్వం 15 శాతం అభివృద్ధి లక్ష్యంతో 20 లక్షల ఉద్యోగాల కల్పనే ధ్యేయంగా పనిచేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో అమ్మ ఒడి ఇస్తామని చెప్పి ఒక్కరికి మాత్రమే అందించగా మా ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి తల్లికి వందనం పథకం ద్వారా డబ్బులు తల్లుల ఖాతాల్లో జమ చేస్తున్నామన్నారు. రేపు, ఎల్లుండి కూడా తల్లుల ఖాతాల్లో డబ్బులు పడతాయన్నారు. తల్లికి వందనం పథకం ఇంత పెద్ద ఎత్తున ఎవరూ అమలు చేయలేదన్నారు. అసెంబ్లీకి రాని వారు దేశం లో కేవలం ఆ పార్టీ లో మాత్రమే ఉన్నారన్నా రు.

ఒక వేళ వచ్చినా వాళ్ల సొంత పనుల కోసం వస్తున్నారు తప్ప ప్రజల సమస్యలు పట్టవన్నారు. తల్లికి వందనం డబ్బులు రెండు వేలు మంత్రి నారా లోకేష్ జేబులో వేసుకుంటున్నారని అన్నారని దానికి లోకేష్ సవాల్ విసిరారని అందుకు సిద్ధమా అని అడిగారు. ఏడాదిలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్ కింద రూ. 34 వేల కోట్లు అందించామన్నారు. ఆరోపించిన వారు పథకాల ఏమి ఇచ్చారో తెలుసుకోవాల న్నారు. గతంలో కంటే సంక్షేమ రంగానికి ఎక్కువగా నిధులు కూటమి ప్రభుత్వం అందిస్తుందన్నారు. అన్నదాత సుఖీభవ క్రింద రైతన్నకు ఈ నెలలోనే సాయం అందిస్తామన్నారు. గత ప్రభుత్వంలో యావరేజ్ గా ప్రతి కుటుంబానికి రూ. 30,000 అందించగా, మేము ప్రతి కుటుంబానికి సూపర్ సిక్స్ ద్వారా రూ. 1.04 లక్షల రూపాయలు అందించామన్నారు. గత ప్రభుత్వంలో పిల్లల భవిష్యత్ గురించి కనీసం ఆలోచించలేదన్నారు. మేము వారి భవిష్యత్ గురించి ఆలోచించి రాష్ట్రంలో పెట్టుబడులు తీసుకువచ్చి ఉద్యోగాలు అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. ఇప్పటికే లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు రాష్ట్రానికి వచ్చాయని దాని ద్వారా దాదాపు 8 లక్షల పైచిలుకు ఉద్యోగాలు వచ్చాయన్నారు. గత ప్రభుత్వ పాలనలో మేనిఫెస్టో బైబిల్, ఖురాన్ అని, ప్రజలను గాలికి వదిలేచారని, వారి భవిష్యత్ గురించి ఆలోచించలేదన్నారు. తల్లికి వందనం, ఫీజ్ రియంబర్స్ మెంటు ఇస్తున్నామన్నారు. మేము పిల్లలును చదివించి వాళ్ళకు మంచి ఉద్యోగాలు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు.

మంత్రి నారా లోకేష్ చెప్పిన సూపర్ సిక్స్ పథకాలు అమలు అన్నీ అమలు చేస్తున్నామన్నారు. మేము సామాన్యులను ఎక్కడా కేసులు పెట్టి వేదించడం లేదన్నారు. గత ప్రభుత్వం అవగాహన రాహిత్యం తో ఈ పని చేసిందన్నారు. 20 లక్షల ఉద్యోగాలు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నామన్నారు. పిల్లలకు మంచి భవిష్యత్ ఇవ్వాలని దేవుడి నీ కోరుకుంటున్నామన్నారు.. ప్రభుత్వ సహకారంతో వారు చదువుకుని భయటకు వచ్చిన తరువాత వారికి ఉద్యోగాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉందన్నారు, అందుకు పెట్టుబడులు తెస్తున్నామన్నారు. అంతేకాకుండా వారికి నైపుణ్యాభివృద్ధి లో శిక్షణ అందిస్తున్నామన్నారు. గత ప్రభుత్వం పెట్టిన ఇబ్బందులు వల్ల రాష్ట్రం నుండి పెట్టుబడిదారులు పొరుగు రాష్ట్రాలకు పారిపోయారన్నారు.. అందులో అశోక్ లైలాండ్, అమర్ రాజా లాంటి తదితర సంస్థలు ఉన్నాయన్నారు. పోలవరం ప్రాజెక్టును గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిందన్నారు. స్త్రీ శక్తి ద్వారా మహిళలకు అన్ని రంగాల్లో సమా న సదుపాయాలు కల్పిస్తామన్నారు. కార్యక్రమంలో తల్లికి వందనం లబ్ధిదారులైన తల్లులు, పిల్లలతో కలసి మంత్రి కేకు కట్టు చేశారు.

## రైతులను పరామర్శిం చేందుకు వెళుతుంటే రాళ్ల దాడా..?: జగన్

మొదటిపేజీ తరువాయి

రైతుల సమస్యలను పట్టించుకోకుండా, తిరిగి వారిపైనే ఎదురు కేసులు పెట్టడం మీకు మాత్రమే చెల్లుతుంది అంటూ జగన్ ట్వీట్ చేశారు.

ఆ నలభై మంది టీడీపీ కార్యకర్తలపై అక్కడున్న 40 వేల మంది ప్రజలు తిరగబడి ఉంటే ఏం జరిగి ఉండేదని జగన్ ప్రశ్నించారు. రైతుల సమస్యలను పరిష్కరించాలి, అన్యాయాన్ని సరిదిద్దాలని కోరితే తానేదో విషయాన్ని డైవర్ట్ చేయడానికి ప్రయత్నిస్తున్నానని ఆరోపించడం దుర్మార్గమని ఆయన మండిపడ్డారు.

# ధర్మవరంలో మెగా జాబ్ మేళా

## మంత్రి సత్య కుమార్ యాదవ్ చొరవతో ధర్మవరంలో మెగా జాబ్ మేళా

## నియోజకవర్గ మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో, సంస్కృతి సేవా సమితి సౌజన్యంతో ధర్మవరం పట్టణంలో జూన్ 24 వ తేదీ మంగళవారం ఉదయం నుండి భారీ స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహించబడనుంది అని నియోజకవర్గ మంత్రి ఇంచార్జ్ హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆదేశాల మేరకు ఈ జాబ్ మేళా ధర్మవరం సి యన్ బి కళ్యాణ మండపంలో నిర్వహిస్తామని తెలిపారు. ఈ జాబ్ మేళాకు 50కి పైగా ప్రఖ్యాత కంపెనీలు పాల్గొననున్నాయి అని తెలిపారు. ఇందులో 2000కిపైగా ఉద్యోగ అవకాశాలు నిరుద్యోగ యువత కోసం అందుబాటులోకి రానున్నాయి అని తెలిపారు. ఈ అవకాశాన్ని ధర్మవరం నియోజకవర్గం యువత పూర్తిగా వినియోగించుకోవాలని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తప్పనిసరిగా తమ విద్యార్హత పత్రాల జిరాక్స్ కాపీలు, ఆధార్ కార్డు, రెండు పాస్‌పోర్ట్ సైజు ఫోటోలు వెంట తెచ్చుకోవాలని తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు వివిధ రంగాలలో ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని వారు తెలిపారు. ఈ జాబ్ మేళా వర్క్ రూట్ సహకారంతో నిర్వహించబడుతోంది అని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 96032 32977 సంప్రదించవచ్చును తెలిపారు. ఈ జాబ్ మేళా ద్వారా ధర్మవరం యువత భవిష్యత్తు వైపు తొలి అడుగు వేయగలదని, ఆర్థిక స్వావలంబన సాధించేందుకు ఇదొక గొప్ప అవకాశమని తెలిపారు.

# లయన్స్ క్లబ్ నూతన కమిటీ ఏర్పాటు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



పట్టణంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో 2025 – 26 సంవత్సరమునకు గాను నూతన కమిటీని ఏర్పాటు చేశారు. లయన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఆకులేటి రమేష్ బాబు, కార్యదర్శిగా వి .నాగేంద్ర, కోశాధికారిగా కె. వెంకటేష్ కుమార్ లను ఏకగ్రీవంగా ఎంపిక చేశారు. క్లబ్బు సభ్యులుగా బండి బాబు, ఎం.వెంకట పార్థసారథి, ఆర్. జి. వెంకటేశులు సభ్యత్వం కలిగిస్తూ తీర్మానం చేశారు. ఈ నూతన కమిటీ వేణుగోపాలచార్యులు అధ్యక్షతన నిర్వహించారు. నూతన కమిటీ వారు మాట్లాడుతూ, లయన్స్ క్లబ్ అభివృద్ధికి అహర్నిశం పాటుపడతామని, వివిధ సేవా కార్యక్రమాలను కూడా చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రస్థాపకులు పీట్టా వెంకటస్వామి, మోహన్ దాస్, పళ్లెం వేణుగోపాల్, గోశే రాధాకృష్ణ, రాజగోపాల్, పుట్లూరు నరసింహులు, రాజీవ్ నేత పాల్గొని నూతన కమిటీని అభినందిస్తూ లయన్స్ క్లబ్ సేవలను మరింత వికృతం చేయాలని కోరారు.

# ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో యోగాంధ్ర విజయవంతం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



ఆదికవి నన్నయ యూనివర్సిటీ ఎన్టీఆర్ కన్వెన్షన్ సెంటర్ లో శనివారం నిర్వహించిన యోగాంధ్ర 2025 కార్యక్రమం విజయవంతంగా జరిగింది. యోగాంధ్ర ప్రోగ్రాంలో భాగంగా టీచింగ్, నాన్ టీచింగ్ సిబ్బందికి యోగా గురువు ఎన్ శివశంకర్ ప్రాణాయామం ఆసనాలను ప్రాక్టీస్ చేయించారు. ఈ కార్యక్రమానికి హాజరైన వీసీ ఆచార్య ఎస్ ప్రసన్న శ్రీ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ పిలుపు మేరకు మే 21 వ తేదీ నుండి జూన్ 21వ తేదీ వరకు ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో యోగాంధ్ర 2025 పేరుతో వివిధ రకాల యోగా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. "వన్ ఎర్త్ - వన్ హెల్త్" నినాదంతో అందరూ యోగ సాధన చేయాలని చెప్పారు. శారీరక, మానసిక ఆరోగ్యానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయం స్థాయిలో ఈ నెల 18వ తేదీన మెగా యోగాంధ్ర ప్రోగ్రామ్ ను నిర్వహిస్తున్నామని, విశ్వవిద్యాలయం ప్రాంగణం తో పాటు అనుబంధ కళాశాలలు దీనిలో భాగస్వామ్యమై విజయవంతం చేయాలని సూచించారు. విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, ఎన్.ఎస్.ఎస్. పీఓ లు, కళాశాలల యాజమాన్యాలు యోగాంధ్ర ప్రోగ్రామ్ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. అలాగే విద్యార్థుల అందరూ యోగాంధ్ర పోర్టల్ లో రిజిస్ట్రేషన్ చేయించుకొనే విధంగా అధ్యాపకులు పర్యవేక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వవిద్యాలయ అధికారులు, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# జగన్ నమ్మకం - చంద్రబాబు మోసఓకే

**కూటమి ఏడాది పాలన అకృత్యాలపై లిఖిత చిట్టా**

**వైఎస్సార్సీపీపై అక్రమ కేసుల జాబితాపై వైయస్ఆర్సీపీ పుస్తకావిష్కరణ**

**వైయస్సార్సీపి జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీమంత్రిచెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ**

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



జగన్ అంటే ఒక నమ్మకమని, నమ్మకానికి భాష్యం అని,అన్నది అన్నట్టు..ఉన్నది ఉన్నట్టుగా పాలన సాగించిన వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి అంటే ప్రజల్లో నమ్మకానికి మారుపేరని వైఎస్ఆర్సిపి జిల్లా పార్టీ అధ్యక్షులు, మాజీమంత్రి చెల్లుబోయిన శ్రీనివాస్ వేణుగోపాలకృష్ణ అన్నారు. కూటమి ప్రభుత్వ అధినేత చంద్రబాబు నాయుడు మోసానికి ప్రతిరూపమని చెల్లుబోయిన ఆరోపించారు. నోటికి వచ్చిన వాగ్దానాలన్నీ చేసి అధికారంలోకి వచ్చి, వాగ్దానాలను, హామీలను మర్చిపోయారని జిల్లా పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి వేణు, తూర్పుగోదావరి జిల్లా పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి ఆరోపించారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో ప్రజలను మోసం చేయడం, వైఎస్సార్సీపీపై అక్రమ కేసులు ఎలా పెట్టాలనే అంశం పైనే కక్ష సాధింపు గానే సాగిందని వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర ఆధ్యక్షులు,మాజీ శాసన సభ్యులు జక్కంపూడి రాజా, రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్,రాజమండ్రి పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్,మాజీ శాసన సభ్యులు తలారి వెంకట రావు,డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి ఆరోపించారు...

**కూటమి ప్రభుత్వ వైఫల్యాపై పుస్తకం విడుదల**

రాజమండ్రి రూరల్ బొమ్మూరు లోని తూర్పుగోదావరి జిల్లా వైఎస్ఆర్సిపి కార్యాలయంలో శనివారం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి వేణు ఆధ్వర్యంలో "జగన్ నమ్మకం- చంద్రబాబు మోసం" అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో ప్రజలను ఏ విధంగా మోసం చేసింది, వైయస్సార్సీపి కార్యకర్తలు, నాయకుల పై ఎటువంటి కక్ష సాధింపు చర్యలు చేపట్టి అక్రమ కేసులు బనాయించిందీ.. ప్రజలకు తెలియాలనే ఉద్దేశంతో వైఎస్ఆర్సిపి ఒక లిఖిత జాబితాను పుస్తక రూపంలో రూపొందించడం జరిగిందని ఈ సందర్భంగా వేణు వివరించారు. ఈ పుస్తక ఆవిష్కరణ కార్యక్రమానికి రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ పరిశీలకులు తిప్పల గురుమూర్తి రెడ్డి ముఖ్య అతిథిగా హాజరుకాగా, వైయస్సార్సీపి యువజన విభాగం రాష్ట్ర అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు జక్కంపూడి రాజా, మాజీ ఎంపీ, వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్, రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్,మాజీ శాసనసభ్యులు తలారి వెంకట్రావు,డాక్టర్ సత్తి సూర్య నారాయణ రెడ్డి,వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి గిరజాల బాబు,కడియం పార్టీ అధ్యక్షులు యాదల సతీష్ చంద్ర స్టాలిన్, పార్టీ సీనియర్ నాయకులు నక్కా రాజబాబు,కంఠమని రమేష్,చీకురుమిల్లి చిన్న,అంగాడ సత్య ప్రియ,సంకీస భవానిప్రియ,సబ్బెళ్ల కృష్ణా రెడ్డి,ఆరే చిన్ని,ఈలి గోపాలం,విప్పర్తి ఫణి, మార్గాని బాలరామ్, కృష్ణ వేణి,సర్కార్ బాషా, హరీష్ చంద్ర తదితరులు పుస్తకాన్ని ఆవిష్కరించిన వారిలో ఉన్నారు. ముందుగా అహ్మదాబాద్ లో విమాన ప్రమాదంలో మృతి చెందిన వారికి తమ సంతాపం తెలియజేసారు

# కొండని పట్టు రంధ్రం కొట్టు బ్లాస్టింగ్ పెట్టు రవాణా చెయ్

**మైనింగ్ వసూళ్లతో పబ్బం గడుపుతున్న కూటమి ప్రభుత్వం.**

**నల్ల కంకర క్వారీల అక్రమాలను నిలువరించరా....**

**అక్రమ క్వారీ లారీల పుణ్యమాని రమణయ్యపేటనుంచి జే.అన్నవరం ఆర్ అండ్ బి ఛిద్రం పట్టించుకోని కూటమి ప్రభుత్వం..**



ప్రజా భూమి ఉభయగోదావరి జిల్లాల ఇన్చార్జ్

ఏలేశ్వరం మండలంలో అక్రమ బ్లాక్ మెటల్ త్రవ్వకాలు, నిబంధనలకు విరుద్ధంగా రవాణా అవుతున్న నూతన కూటమి ప్రభుత్వంలో కూడా సంబంధిత అధికారులు గానీ ప్రజా ప్రతినిధులు గాని పట్టించుకోవటం లేదని ఈ ప్రాంత వాసులు విమర్శిస్తున్నారు. ఏలేశ్వరం మండలంలోని బూర్గు మాను క్వారీ గొంటివానిపాలెం సొసైటీ క్వారీ, నక్కల మెట్ట క్వారీ గురువులు క్వారీ గొంతువానిపాలెం మర్రివీడు జే అన్నవరం లలో ఉన్న బినామీల క్వారీ ల నుండి నల్ల కంకర్లను అక్రమంగా బ్లాస్టింగ్లు చేసి చిన్నంపేట సమీపంలో ఉన్న క్రషర్లకు ఏలేశ్వరంలోని ఉన్న క్రషర్లకు కొండలను ఎటువంటి అనుమతులు లేకుండా బ్లాస్టింగ్లు చేసి ఆక్రమణ దారులు అక్రమంగా రవాణా చేస్తున్నారు. కొండలకు డ్రిల్లింగ్ చేయి బ్లాస్టింగ్ లు పెట్టు అక్రమంగా తరలించు అన్న చందాగా కాకినాడ జిల్లా ఏలేశ్వరం మండలం అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగల మండలం రాజవొమ్మంగి అటవీ శాఖ పరిధిలో ఉన్న రిజర్వ్ అటవీ ప్రాంతంలో ఈ బ్లాస్టింగులు విచ్చలవిడిగా జరుగుతున్నాయి. అధికారులకు నెలసరి ముడుపులు చెల్లిస్తున్న రాజకీయ నాయకులు మూడు పువ్వులు ఆరు కాయలు అన్న చందాగా ఈ వ్యాపారం సాగుతుంది. అంతేకాక కాకినాడ జిల్లా అల్లూరి సీతారామరాజు జిల్లా లలో ఉన్న ఈ క్వారీలను ప్రభుత్వ అనుమతులు లేకుండా కొన్ని క్వారీలు ప్రభుత్వ అనుమతులతో ఉన్న కొన్ని ఈ అక్రమ దందాను రాజకీయ పలుకుబడి అటు వైయస్సార్ పార్టీలోనూ ఇటు జనసేన పార్టీలోనూ నాయకులుగా చలామణి అవుతూ తమ సామ్రాజ్యాన్ని విస్తరించుకు పోతున్నారు.

ఈ క్వారీలలో ఏర్పాటు చేసిన బ్లాస్టింగ్లతో ప్రజలు భయభ్రాంతులను చెందుతున్నారు. ఒకవైపు ఏలేరు రిజర్వాయర్ ప్రాజెక్టుకు సమీపంగా ఉన్న మట్టి గట్టు ఉంది. ఈ క్వారీలు మరో వైపు సమీపంలో ఉన్న గ్రామాలలోని ఇండ్లకు బ్లాస్టింగ్ ల వల్ల వచ్చే శబ్ద తరంగాలతో ప్రజలు ప్రాణాలు గుప్పెట్లో పట్టుకొని ప్రతినిత్యం జీవనం సాగిస్తున్నారు.

ఇది ఎలా ఉండగా కాకినాడ జిల్లా వ్యాప్తంగా గతంలో వైసిపి పార్టీ తరపున ఎంపీగా పోటీ చేసిన వ్యక్తి ప్రస్తుతం ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కూటమి ప్రభుత్వములో ఉన్న వ్యక్తి ఆధ్వర్యంలో నల్ల కంకర క్వారీ ల నుంచి లభించే మెటీరియల్తో క్రషన్లో ఆడించి తరలిస్తున్న వారిపై అధికార దర్జీగా వ్యవహరిస్తూ ఇంటి అవసరాలతో పాటు గ్రామపంచాయతీలలో నిర్మిస్తున్న లింక్ రోడ్లతో సహా జిల్లా వ్యాప్తంగా ఆర్ అండ్ బి హైవే వంటి వాటికి తరలిస్తున్న 20 ఎం.ఎం బేబీ చిప్స్ 30 ఎం.ఎం 40 ఎం.ఎం కంకర్ల పైనే కాకుండా డాక్టర్లలో మట్టి తరలించిన వారి ఇళ్లలో ఉన్న వేస్ట్ మట్టిని తరలించిన డాక్టర్కు 350 రూపాయలు లారీకి 650 రూపాయలు వంతున ఎక్కడకక్కడ మైన్స్ ఠానాలుగా ఏర్పాటు చేసిన ప్రైవేట్ యాజమాన్యం సిబ్బందితో వసూళ్లను నిర్వహిస్తుంది. ఇదే మీ అన్యాయమని అడిగితే మాకు తెలియదు మమ్మల్ని వసూలు చేయమంటున్నారు అంతే అని ఆ ప్రైవేట్ యాజమాన్య సిబ్బంది ఈ ప్రాంతంలో అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వం ఉందా ప్రభుత్వం ఉంటే గనులు శాఖ ఏమైంది ఎందుకు ప్రైవేటు యాజమాన్యం ద్వారా ప్రజలను దోపిడీ చేస్తున్నారు అనే ప్రశ్నించే ప్రజా నాయకుడే లేరు. ఇది బ్రిటిష్ ప్రభుత్వమా లేక ప్రజాస్వామ్యంలో ఉన్న కూటమి ప్రభుత్వ మా అని నల్ల కంకరి వినియోగదారులు వాపోతున్నారు.

గత ఐదు సంవత్సరాలుగా రాక్షస పాలన జరిగింది బాబోయ్ అంటూ ప్రజలు విసికెక్కిపోయి కూటమి ప్రభుత్వాన్ని గద్దికేక్కిస్తే వైసిపి ప్రభుత్వం ధ్వారణి లోనే కూడా గత సంవత్సరం కాలం నుండి ఈ ప్రాంతంలో పరిపాలన కొనసాగిస్తుందని విమర్శలు సర్వత్ర వినపడుతున్నాయి. ఎన్నికల సమయంలో ప్రస్తుత కూటమి ప్రభుత్వంలో భాగస్వామి అయినా జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ ఏలేశ్వరంలో జరిగిన ఎన్నికల సభలో ఇలాంటి నియంతత్వ ప్రభుత్వాన్ని గద్దధింపండి ప్రజల ఊపిరికి ఊతమిస్తామని హామీ ఇచ్చి అదే జనసేన పార్టీలో ఉన్న ఒక వ్యక్తి వైసీపీ ప్రభుత్వ అధికారంలో ఉండేటప్పుడు ఉన్న మరో వ్యక్తి ఈ అక్రమ రవాణాలకు ఆజ్యంకి పోస్తున్నారు. కోట్లాది రూపాయలు ప్రజాప్రతి నిధులకు అధికారులకు లంచాలుగా ముట్ట చెప్పి చేతులకు గాజులు వేసుకొని కూర్చుంటామా అని అంటూ ఎవరికి ఏమి చేయాలో మాకు తెలుసు ఆలా చేసిన తరువాత ఫలితం చూసి చెప్పుదురు అంటూ చంపడానికి కూడా మేము సిద్ధం అనే విధంగా పరోక్షంగా హెచ్చరి స్తున్నారు. దీనిలోని మర్మం తమ కోరీలని ఎవరైనా ఆపితే ఫలితం హత్య రాజకీయం చేయడమేననే అర్థం వచ్చేటట్లుగా మాట్లాడుతున్నారు. దీనిని బట్టి వారి ధోరణి లో ఏ విధంగా ఉందో ప్రతి ఒక్కరూ గమనించవచ్చు. తమ క్వారీల జోలికి వస్తే చంపేస్తాం అన్నా అర్థంతో వారు హెచ్చరించడం ప్రజలు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. ఒక్కొక్క నియోజకవర్గ ప్రజాప్రతినిధికి లక్షల్లో తాము ముడుపులు అప్పజెప్పి అధికారులకు కూడా జేబులు నింపి అనాది గా ఈ వ్యాపారం చేస్తున్నామే గాని ఊరకే వ్యాపారం చేయట్లేదని వారు హెచ్చిరిక తో కూడిన



ఆహం తో పేర్కొంటున్నాడం లో వారి పోకడ స్పష్టంగా అర్థమవుతుంది.

ఇలాంటి విషయాలను మీడియాలో కథనాలు వచ్చినాలు గా వచ్చిన సంబంధిత అధికార యంత్రాంగం తో పాటు రెవెన్యూ యంత్రాంగం అటవీ యంత్రాంగం మామూళ్ల ముసుగులో కనీసం విచారణ కూడా చేపట్టడం లేదు. వైసిపి పార్టీకి చెందిన ఒక ఎమ్మెల్సీ ఒకరు ప్రత్తిపాడు నియోజకవర్గానికి చెందిన జనసేన నాయకుడు కలిసి కొండల్ని పిండి చేసి గనులను వ్యాపార వనరులుగా మార్చుకున్నారు. అలాగే ఒక బిజెపి పార్టీకి చెందిన నాయకుడు కూడా ఈ అక్రమ గనుల వ్యవహారంలో అక్రమార్గము చేస్తున్నారని విమర్శలు ఉన్నాయి. గతంలో సరే ప్రస్తుతం కూటమి ప్రభుత్వం కూడా వారి అడుగు జాడలలో నడుస్తున్నారు. ఈ అక్రమ మైనింగ్ దందా వ్యాపారాలు పగలు, రాత్రులు అనే తేడా లేకుండా

ఓవర్ లోడ్ తో లారీల పైన టిప్పర్లు తో తిప్పుతుంటే సి. రాయవరం, రమణయ్య పేట ఏలేశ్వరం పరిసర ప్రాంతాల్లో ప్రజలు భయ భ్రాంతు లకు గురై రోడ్ పై రావాలంటే ప్రాణాలు గుప్పెట్లో పెట్టు కోవాలిసి పరిస్థితి నెలకొని ఉంది. ఆ క్వారీలల్లో బ్లాస్టింగ్ వల్ల ఇంటి గోడలు బీటలు వారుతున్నాయని గృహ యజమానులు గగ్గోలు పెడుతున్నారు. భారీ వాహనాల్లో బండరాళ్ళు తరలిస్తుంటే రాళ్ళు మీదపడిప్రాణాలు కోల్పోయిన సంఘటనలు కూడా ఉన్నాయి. ఈ సంఘటనలో ఎవరైనా మృత్యువాత పడితే బీకాం గా వ్యవహారాన్ని చక్కబెట్టి రాజకీయ పలుకుబడితో అధికారులను కట్టిపడేసి వాటిని రూపుమాపుకుం టున్నారు. ఇన్ని ప్రమాదాలు జరిగినప్పటికీ అధికార యంత్రాంగం ప్రజా ప్రతినిధులు పట్టించు కోవడం లేదనే విమర్శలు ఉన్నాయి. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం అధికార యంత్రాంగం ప్రజాప్రతినిధులు పట్టించుకొని ఇటువంటి వ్యవహారంపై గత చర్యలు తీసుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. లేకుంటే ప్రజాగ్రహానికి గురి కావలసి వస్తుందని వారు హెచ్చరిస్తున్నారు. ప్రజలు ఆందోళనలు, ధర్నాలు, రాస్తారోకోలు చేపట్టే రోజులు ఆసన్నమయ్యాయి. నాయకులు పలుకబడి, మామూళ్ల ముసుగు నుండిఅధికారులు బయటకు రండని పిలుపునుస్తూ ఈ





# నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజాస్వామ్య సంరక్షణ రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమం

ప్రజా భూమి ప్రతినిధి నిడదవోలు




తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ పోరంకి వెంకటేశ్వరరావు అధ్యక్షతన మరియు తూర్పుగోదావరి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మరియు నిడదవోలు టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ మేడవరపు భద్రం దొర, పిసిసి సెక్రటరీ మురళి సంయుక్త ఆధ్వర్యంలో నిడదవోలు టౌన్ లో నిడదవోలు ఫ్లైఓవర్ దగ్గర గణేష్ కాంప్లెక్స్ నుండి నిడదవోలు పట్టణ కాంగ్రెస్ కార్యాలయం వరకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ర్యాలీగా బయలుదేరి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజాస్వామ్య సంరక్షణరాజ్యాంగ పరిరక్షణ ఉద్యమ ర్యాలీ చేశారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు డాక్టర్ టి.కే. విశ్వేశ్వర రెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం భారత రాజ్యాంగాన్ని భ్రష్టు పట్టిస్తూ హిందూ రాజ్యాంగాన్ని అమలు చేయాలని ప్రయత్నాలు చేస్తుందని భారత దేశంలో ఉన్న మైనారిటీలైన ముస్లింలు క్రైస్తవులు ఇతర మైనార్టీ వర్గాల కు రక్షణ లేకుండా చేసే ప్రయత్నం చేస్తున్నారని దానిని అడ్డుకొనే భాగంలో ఇంటింటికి కాంగ్రెస్ పార్టీ అని నినాదంతో ప్రతి ఇంటికి కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ తీర్మానాలను కరపత్రాల రూపంలో ముద్రించి పంపిణీ చేయడం జరుగుతుందని ప్రజల్లో అవగాహన తీసుకువచ్చే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేస్తున్నామని అన్నారు. ప్రజాస్వామ్య సంరక్షణ రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమం తో కదం తొక్కిన నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అన్నారు. భారీ జన సందోహంతో నిడదవోలు నియోజకవర్గం లో పురవీధుల గుండా కరపత్రాలను పంపిణీ చేస్తూ పాదయాత్ర చేస్తూ ర్యాలీగా బయలుదేరిన నిడదవోలు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, శ్రేణులు. నాయకులు ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని రాజ్యాంగాన్ని రక్షించాలని అనే సంకల్పంతో నిడదవోలులో గర్జించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు, కూటమి ప్రభుత్వం పై విరుచుకుపడిన నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కాంగ్రెస్ శ్రేణులు. ఈ సందర్భంగా జాతిపిత మహాత్మా గాంధీ, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారుల విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ ప్రజాస్వామ్య సంరక్షణ రాజ్యాంగ పరిరక్షణ ఉద్యమ ర్యాలీలో పిసిసి వైస్ ప్రెసిడెంట్ మార్టిన్ లూథర్, జిల్లా ప్రసార కమిటీ చైర్మన్ డాక్టర్ వడయార్, జిల్లా అధికార ప్రతినిధి అడుసుమిల్లి రరేష్, జిల్లా మహిళా అధ్యక్షురాలు మోతా శారద, రాజమహేంద్రవరం రూరల్ నియోజవర్గ కోఆర్డినేటర్ తాడాల కొండరాజు, రాజానగరం నియోజకవర్గ కోఆర్డినేటర్ డాక్టర్ శ్రీనివాస్ వడయార్, జిల్లా ఐఎన్టీయూసీ అధ్యక్షులు జేటి రామారావు, కిసాన్ విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాకర్ల హరిబాబు, జిల్లా బీసీ సెల్ చైర్మన్, జిల్లా సోషల్ మీడియా చైర్మెన్, కడియం మండలం ప్రెసిడెంట్ సత్యనారాయణ రాజు, నిడదవోలు అసెంబ్లీ నియోజకవర్గంలోని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# పెద్దాపురం నవోదయలో నిర్వహించిన పేరెంట్ టీచర్ కౌన్సిల్ సమావేశం

**నూతన కమిటీని ఎన్నుకున్న 450 మంది విద్యార్థుల తల్లిదండ్రులు**

**నూతన కమిటీతో తొలి సమావేశం నిర్వహించిన ప్రిన్సిపాల్ బి సీతాలక్ష్మి**

ప్రజా భూమి ప్రతినిధి పెద్దాపురం



పెద్దాపురం లో పిఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయలో శనివారం పేరెంట్ టీచర్ కౌన్సిల్ ఎగ్జిక్యూటివ్ బాడీ ఎన్నికలు నిర్వహించడం జరిగిందని ప్రిన్సిపాల్ బి సీతాలక్ష్మి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమావేశంలో 450 మంది విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారని వారి నుండి అందరి ఏకాభిప్రాయంతో అన్ని తరగతుల నుండి తుమ్మల దుర్గ నాగేశ్వరరావు,ఎం కిషోర్,ఎస్ ఆదిలక్ష్మి,ఎ నారాయణ,ఎం రామలింగేశ్వరరావు,కె ఉష శ్రీనివాస్,జి విష్ణు,పి శ్రీనివాస్,ఎన్ సూరిబాబు స్టూడెంట్ పేరెంట్ ప్రతినిధులుగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. కమిటీ విధి విధానాల గురించి ప్రిన్సిపాల్ బి సీతాలక్ష్మి నిర్వహించిన తొలి సమావేశంలో వైస్ ప్రిన్సిపాల్ కె రామకృష్ణయ్య మాట్లాడుతూ నవోదయ విద్యాలయ అభివృద్ధికి మరియు పురోగతికి తల్లిదండ్రుల యొక్క సహాయ సహకారాలు ఎంతగానో అవసరమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నవోదయ విద్యాలయ నుండి కమిటీలో ఐదుగురు సభ్యులని ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు. సనపల సత్యనారాయణ పీజీటీ(ఇంగ్లీష్),డి చక్రవర్తి పీజీటీ (మ్యాథమెటిక్స్),వి జగన్మోహన్రావు పిజిటి (హిస్టరీ), వి ప్రేమలత ఎస్ యు పి డబ్ల్యు టీచర్ మరియు మధుబాల టిజిటి (సైన్స్)లని కమిటీలో ఎన్నుకున్నట్లు తెలిపారు.

ప్రజాభూమి


## భాష్యం స్కూల్ పిఠాపురం నందు ఘనంగా ఫాదర్స్ డే వేడుకలు

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం



కాకినాడ జిల్లా పిఠాపురం పట్నంలో స్థానిక వైయస్సార్ తారకరామ నగర్ నందు గల భాష్యం స్కూల్ నందు ఫాదర్స్ డే వేడుకలను శనివారం నాడు అత్యంత ఘనంగా నిర్వహించారుఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు అత్యధిక సంఖ్యలో పాల్గొన్నారుజీవితంలో మనల్ని ముందుకు నడిపించి తాను మాత్రం వెనక నుండి చేయూతనివ్వడమే తన బాధ్యతగా అదే తన సంతోషంగా భావిస్తారని తండ్రి యొక్క గొప్పదనాన్ని పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ పోలపర్తి వేణు వివరించారు ప్రతి సంవత్సరం తమ పిల్లలకు తల్లిదండ్రుల యొక్కగొప్పతనాన్ని అందులోనూ ముఖ్యంగా తండ్రి యొక్క విశిష్టతను తెలపడానికి ఈ ఫాదర్స్ డే కర్యక్రమాని ప్రతి సంవత్సరం తమ పాఠశాలలో నిర్వహిస్తామని అన్నారు అలాగే పాఠశాల ప్రైమరీ హెచ్ఎం శ్రీమతి అరుణ మాట్లాడుతూ మాతృదేవోభవ పితృదేవోభవ ఆచార్యదేవోభవ అనే నానుడి తొ తల్లి యొక్క గొప్పతనమే గాక తండ్రి గొప్ప విశిష్టత స్థానాన్ని కలిగినవాడని తండ్రి యొక్క గొప్పతనాన్ని తమ పిల్లలకు చిన్నతనం నుండి చెప్పటమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం అని తమ పాఠశాలకు విచ్చేసిన తల్లిదండ్రులకు అలాగే భాష్యం తండ్రులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి విచ్చేసిన తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహించి గెలిచిన వారిని బహుమతులతో సత్కరించారు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తల్లిదండ్రులు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాల సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించారు.

## ఆసుపత్రి ప్రారంభోత్సవానికి ఆహ్వానం

ప్రజా భూమి జగ్గంపేట





గోకవరంలో ఆదిత్య మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం జూన్ 21వ తేదీ శనివారం మధ్యాహ్నం మూడు గంటల ఆరు నిమిషాలకు జగ్గంపేట శాసన సభ్యులు, తిరుమల తిరుపతి దేవ స్థానం పాలక మండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా జరుగుతుంది. ఈ కార్యక్రమానికి జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ కి, రాజనగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ కి, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షు లు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి మేడకి ఆహ్వాన పత్రికలు అందజేసిన ఆసుపత్రి యాజమాన్యం డాక్టర్ పాలూరి బోసు బాబు, దాసరి తమ్మన దొరగారు, కందుల బాబ్జి పాల్గొన్నారు.

## బిశెట్టి సూరిబాబు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు బీశెట్టి సూరిబాబు సోదరుడు బీసెట్టి శివ ఇటీవలే మరణించడంతో శనివారం గెద్దనాపల్లి లో వారి స్వగృహం నందు జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలక మండల సభ్యులు జ్యోతుల నెహ్రూ సూరిబాబు కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట కిర్లంపూడి మండల టిడిపి అధ్యక్షులు చదరం చంటిబాబు, గెద్దనాపల్లి మాజీ సర్పంచ్ సూరిశెట్టి వెంకట శివ కాళ్ల వెంకటేష్, సూరిశెట్టి శ్రీను, ముల్లేటి గంగారావు, పెదకం శెట్టి మల్లారావు, మొయిళ్ళ అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం పేరుతో బ్యాంకులో డబ్బులు పడటంతో సంబరాలు చేసుకున్న తల్లులు


ప్రజా భూమి జగ్గంపేట



కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక అభివృద్ధి సంక్షేమ పథకాల్లో ముందుకు వెళ్తుందని అని జగ్గంపేట మండలం జె. కొత్తూరు గ్రామ ప్రజలు తెలిపారు. శనివారం జె. కొత్తూరు గ్రామం లో జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్ ఆధ్వర్యం లో కూటమి నాయకుల చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తూచా తప్పకుండా జూన్ 14 న తల్లికి వందనం పేరిట విద్యార్థుల తల్లిల ఎకౌంట్లో నగదు వేయడం తమకు ఎంతో ఆనందంగా ఉందన్నారు. థాంక్యూ సీఎం సార్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం సురేష్ మాట్లాడుతూ కోటమి ప్రభుత్వం సంక్షేమ పథకంలో దూసుకుపోతుంటే ప్రతిపక్ష పార్టీ చూసి ఓర్వలేకపోతుందన్నారు. జూన్ 14 నుంచి తల్లిలా ముఖాల్లో సంతోషం కనబడుతుందని ఆయన తెలిపారు. అదేవిధంగా జగ్గంపేట నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ అభివృద్ధి పథంలో ముందుకు నడిపిస్తున్నారని ఆయన తెలిపారు.

## తిరుమల పాదయాత్ర చేస్తున్న సీతారామ శర్మ కు ఆతిథ్యం అందించిన పాలచర్ల నాగేంద్ర చౌదరి

ప్రజా భూమి జగ్గంపేట



అనకాపల్లి జిల్లా నాతవరం మండలం చిక్కుడుపాలెం గ్రామంలో సీతారామ శర్మ , ఒక మంచి దృఢ సంకల్పంతో, హిందూ ధర్మం కోసం ధర్మ రక్షణ కోసం ఆ ఊరిలో పాండవ నది దగ్గరలో భారతదేశంలోనే ఎక్కడా లేని విధంగా సుమారుగా 80 దేవాలయాలు నిర్మించాలని సంకల్పంతో ప్రారంభించి భూగర్భ శివాలయం నిర్మించి మిగతా దేవాలయాలు త్వరగా పూర్తవ్వాలని కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మొక్కుకుని కాలినడకన తీర్థయాత్ర చేస్తూ తిరుపతి బయలుదేరిన శర్మ జగ్గంపేటలో భారతీయ ధర్మ పరిషత్ కార్యనిర్వాహక అధ్యక్షులు తెలుగుదేశం పార్టీ యువనాయకులు శ్రీ పాలచర్ల నాగేంద్ర చౌదరి ఆతిథ్యం ఇచ్చి వారిని సత్కరించి వారి ఉండడానికి వసతి ఏర్పాటు భోజనం వసతి ఏర్పాటు చేసి ఆ యొక్క పుణ్యక్షేత్రం వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగింది. శర్మ మాట్లాడుతూ నాగేంద్ర చౌదరి గురించి తెలుసుకొని నేను చాలా సంతోషపడ్డాను ఈయన చేసే ధర్మకార్యాలు హిందూ ధర్మం కోసం పాటుపడుతున్న విధానం గోసమరక్షణా కార్యక్రమం చాలా అభినందనీయమని తెలియజేశారు, ఈ సందర్భంగా శర్మ నాగేంద్ర చౌదరిని ఆశీర్వదిస్తూ దీవిస్తూ ఇంకా ఎన్నో ధర్మకార్యాలు చేయాలని హిందూ ధర్మం కోసం పాటుపడాలని గోవుల్ని రక్షిస్తున్న మీకు ఆ పరమేశ్వరుడు ఆశీస్సులు ఉండాలని దీవించిన సీతారామ శర్మ

## డాక్టర్ సునీల్ కుమార్ కు గ్లోబల్ స్టార్ ఐకాన్ అవార్డ్

ప్రజాభూమి ప్రతినిధి పిఠాపురం




కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పిఠాపురం గ్లోబల్ ఫౌండేషన్ తొమ్మిదవ వార్షికోత్సవంలో భాగంగా ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ డా. వి.సురేష్ కుమార్ ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న గ్లోబల్ స్టార్ ఐకాన్ అవార్డ్ 2025 పురస్కారాల్లో భాగంగా పిఠాపురంకు చెందిన సీనియర్ జర్నలిస్ట్ డాక్టర్ సునీల్ కుమార్ యాండ్ర గ్లోబల్ స్టార్ ఐకాన్ పుష్కారానికి ఎంపికయ్యారు. గ్లోబల్ ఫౌండేషన్ తొమ్మిదవ వార్షికోత్సవ కార్యక్రమాలు హైదరాబాద్ లోని త్యాగ రాయ గాన సభ ప్రాంగణంలో ఉన్న కళా మారుతి వేదికలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తెలుగు చలనచిత్ర పరిశ్రమ నుంచి ముఖ్యఅతిథిగా 30 ఇయర్స్ ఇండస్ట్రీ డా. బి.పృథ్వీరాజ్, అతిథులు సినీ నటి పవిత్ర, మిస్ యూనివర్స్ 2022 డాక్టర్ సృజన, వర్ధమాన నటి కొల్లు నాగశ్రీ, సింగర్ మరియు యాంకర్ ప్రశాంతి, న్యాయవాది, సినీ ఆర్టిస్ట్ పసునూరి శ్రీనివాసులు, రియాల్టర్ ఆక్సిజన్ ఫౌండర్ సీఈవో డా. నంది రామేశ్వరరావు తదితరులు చేతుల మీదుగా డాక్టర్ సునీల్ కుమార్ యాండ్ర గ్లోబల్ స్టార్ ఐకాన్ అవార్డ్ 2025 అందుకున్నారు. సునీల్ కుమార్ పాత్రికేయ వృత్తిలో అతి చిన్న వయస్సులోనే ఎన్నో కథనాలు రాసి సమాజానికి దోహదపడేవిధంగా ఆయన రచనలు చేశారు. అదే విధంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలో నటుడిగా, రచయితగా, దర్శకుడిగా వ్యవహరిస్తున్నారు. డా.సునీల్ కుమార్ యాండ్ర ఇప్పటికే పలు టివి ఛానళ్లు, పలు పత్రికల్లో పాత్రికేయుడిగా వివిధ హోదాల్లో పనిచేశారు. అవార్డు అందుకున్న సంద ర్భంగా డా. సునీల్ కుమార్ యాండ్ర మాట్లాడుతూ గ్లోబల్ ఫౌండేషన్ నిర్వహిస్తున్న పలు సేవా కార్యక్రమాలు తనను ఎంతగానో ఆకట్టుకున్నా యని, ఫౌండేషన్ ఛైర్మన్ డా. వి.సురేష్ కుమార్ చేస్తున్న సేవకు కృతజ్ఞతలు తెలిపారు. తొలుత కార్యక్రమంలో భాగంగా ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో చిన్నారులు చిన్నారులు చేసిన సాంప్రదాయ నృత్యాలు ప్రేక్షకులను ఆకట్టుకున్నాయి. కార్యక్రమం అనంతరం గ్లోబల్ ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ డా. వి.సురేష్ కుమార్ "ఓహో" ఓటిటి లోగోను అతిథులు చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ఫౌండర్ ఛైర్మన్ డా. వి. సురేష్ కుమార్ మాట్లాడుతూ చిన్న సినిమా, షార్ట్ ఫిలిమ్స్, కవర్ సాంగ్స్, ప్రైవేట్ ఆడియో వీడియోలు ఓహో ఓటిటి ద్వారా రిలీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గ్లోబల్ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ ముప్పిడి హరీష్, కల్చరల్ ఆర్గనైజర్ యలమంచి వరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## మైక్రో ఫిల్టర్ బెడ్ మంచినీటిని అందించేందుకు ఎస్టిమేట్ కాపీలను ఎమ్మెల్యే నెహ్రూ కు అందజేసిన టిడిపి నాయకులు

ప్రజా భూమి జగ్గంపేట



గండేపల్లి మండల కేంద్రంలో హైవే పక్కన ఉన్న పెద్ద చెరువుని అభివృద్ధి చేసి అలాగే పోలవరం కాలవ నుండి గోదావరి జలాలను ఈ చెరువులోకి మోటర్ ద్వారా మళ్ళించి ఆ నీటిని మైక్రో ఫిల్టర్ బెడ్ ద్వారా శుద్ధిచేసి ఆ నీటిని ఊర్లో గల వాటర్ ట్యాంకులకు లిఫ్ట్ చేసి ఆ నీటిని గండేపల్లి గ్రామంలో గల ప్రజలందరికి కూడా తాగునీటికి గోదావరి జిల్లాలను అందజేసే ప్రక్రియకు మన ప్రియతమ నాయకులు శ్రీ శ్రీ జ్యోతుల నెహ్రూ గారు శ్రీకారం చుట్టారు. దానికి ఆర్డబ్ల్యూఎస్ ఇంజనీరింగ్ అధికారులు 190 లక్షలు (ఒక కోటి 90 లక్షలు) కు ఎస్టిమేట్ వేయడం జరిగింది. ఆ ఎస్టిమేట్ ను గండేపల్లి గ్రామ టిడిపి నాయకులు గండేపల్లి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పోతుల మోహన రావుకలిసి జగ్గంపేట రావులమ్మ నగర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ లో జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూకి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొల్లంరెడ్డి రామకృష్ణ, వెంపాటి రాజు, రెడ్డి సుబ్బారావు, వెంపాటి సతీష్, పైల వెంకన్న, ముంగర సూర్యారావు, దారా కాటయ్య, చిటికెల కన్నబాబు, పెనుగాడి నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

## గెద్దనాపల్లిలో ఒకే కుటుంబంలో ఐదుగురు పిల్లలకు తల్లికి వందనం 65,000 అందుకున్న తల్లిదండ్రులు

### చంద్రబాబుకు, పవన్ కళ్యాణ్ కు, లోకేష్ కు, జ్యోతుల నెహ్రూకు కృతజ్ఞతలు తెలియజేసిన కుటుంబం

ప్రజా భూమి జగ్గంపేట



ఒకే ఇంట్లో ఐదుగురు పిల్లలకు.. ఒకేసారి రూ.65 వేలు.. 'తల్లికి వందనం' నగదు బ్యాంకు ఖాతాలో జమ అవ్వడంతో కిర్లంపూడి మండలం గెద్దనాపల్లి గ్రామంలో కోనా గణేశ్వరరావు రామ తులసీ దంపతుల కుటుంబంలో అంతులేని ఆనందం కనిపిస్తోంది. శనివారం జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ వారి ఇంటి వద్దకు వెళ్లి వారి పిల్లలు ధనలక్ష్మి, దినేష్, ధనుష్, రాము, లక్ష్మణ్ లను పేరుపేరునా పలకరించి వారు చదువుకుంటున్న చదువుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు ఎమ్మెల్యేకు తమ పిల్లల చదువుకు సాయం చేసిన చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్, మా ఎమ్మెల్యే అయిన మీకు కుటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నామని గత ప్రభుత్వంలో ఒక్కరికే అమ్మఒడి వచ్చేదని ఇప్పుడు మా పిల్లలందరికీ తల్లికి వందనం రావడంతో మా పిల్లలందరినీ చక్కగా చదివించుకుని ప్రయోజకులను చేసుకుంటానని ఆమె ఎమ్మెల్యేకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చదరం చంటిబాబు,భూపాలపట్నం ప్రసాద్, సూరిశెట్టి వెంకట శివ, బోదిరేడ్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## : మిస్సింగ్ కేసును 12 గంటలు వ్యవధిలో ఛేదించిన ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం,పోలీస్ సిబ్బంది


ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



కాకినాడ జిల్లా ప్రత్తిపాడు మండలం ధర్మవరం గ్రామానికి చెందిన నిస్సి గోల్డ్ అనే 15 సంవత్సరాలువయస్సు గల అమ్మాయి ఈ నెల 12వ తేదీ మధ్యాహ్నం 12 గంటలకు కనిపించకుండా పోయినట్లు, గుర్తించిన ఆమె తల్లిదండ్రులు, బంధువులు చుట్టూ ప్రక్కల వెతికినా ఆచూకి దొరకకపోవడంతో వారి తల్లిదండ్రులు ఈ నెల 13వ తేదీ రాత్రి 10 గంటలకు ప్రత్తిపాడు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు.బాధితుల ఫిర్యాదు మేరకు బాలిక మిస్సింగ్ అయినట్లు ప్రత్తిపాడు పోలీసులు కేసు నమోదు చేసి వెంటనే ప్రత్తిపాడు సిఐ సూర్య అప్పారావు ఆధ్వర్యంలో ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మీకాంతం వారి సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి తనిఖీ చేపట్టారు.మిస్సింగ్ అయిన అమ్మాయిని అత్యంత చాకచక్యంగా కేసు నమోదు అయిన 12 గంటల వ్యవధిలో అమ్మాయి ఆచూకీ కనుగొని తల్లిదండ్రులకి అప్పగించారు.మిస్సింగ్ అమ్మాయి కేసును అతి తక్కువ సమయంలో ట్రేస్ చేసి వారి తల్లిదండ్రులకు అప్పగించడంలో కృషి చేసిన ప్రత్తిపాడు ఎస్సై లక్ష్మి కాంతంను మరియు వారి సిబ్బందిని డిఎస్పీ,సిఐలతో పలువురు పోలీస్ ఉన్నతాధికారులు అభినందించారు

## నా పేరు అమరాది వెంకట్రావు..
## ప్రత్తిపాడు తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షుడను....

. ప్రజా భూమి ప్రతినిధి ప్రత్తిపాడు



ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా ఏడాది పూర్తి చేసుకొన్న సందర్భంగా రాష్ట వ్యాప్తంగా విజయోత్సవ ర్యాలీ నిర్వహించుకోవడం జరిగింది... అందులో భాగంగా మా శాసన సభ్యురాలు వరుపుల సత్యప్రభ రాజా అధ్వర్యంలో నియోజక వర్గంలో కూడా విజయోత్సవ ర్యాలీ నిర్వహించుకోవడం జరిగింది. ఈ విజయోత్సవ ర్యాలీ లో ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా గారికి ప్రతీ గ్రామంలో ప్రజలు బ్రహ్మ రథం పట్టారు. పూలు చల్లుతూ, పూల మాలలు వేస్తూ, గజ మాలలు వేస్తూ, హారతులు ఇస్తూ, జేజేలు పలుకుతూ , బాణ సంచా కాలుస్తూ, సంబరాలు చేసుకొంటూ స్వాగతం పలికారు.

ప్రజలు అంతా కూటమి పాలన పట్ల సంతోషంగా ఉన్నారు.. తల్లికి వందనం లబ్ధిదారులు అయితే రెట్టింపు సంతోషంగా ఉన్నారు...కానీ ఈరోజు పేపర్ లో ఒక వార్త చూసాం... మురళి రాజు అనే వ్యక్తి మా విజయోత్సవ ర్యాలీని విమర్శిస్తూ మీడియాలో ప్రకటన ఇచ్చారు..మురళి రాజు అనే వ్యక్తి ఒక విషయం గుర్తుంచుకోవాలి.. ముందుగా మీరు ఎన్నికల వరకూ ఏ పార్టీలో ఉంటారు... ఎన్నికలలో ఏ పార్టీ కి పని చేస్తారు..ఎన్నికలు అయిన వెంటనే ఏ పార్టీ కి పని చేస్తారు...సమాధానం చెప్పాలి..మీరు ఏ స్థాయి వ్యక్తి అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి.మీ స్థాయి గుర్తుంచుకొని మాట్లాడటం మంచిది...డబ్బులు హోదా ఇస్తాయి అనుకోవడం తప్పు.. డబ్బులు బాగా సంపాదించారు. మంచిది. స్థాయి గుర్తుంచుకొని మాట్లాడితే ఇంకా మంచిది.. ఇంక విజయోత్సవ ర్యాలీ గురించి మాట్లాడుతూ అవినీతి , అరాచకం, రెడ్ బుక్ రాజ్యాంగం అంటూ ఏవేవో మాట్లాడారు. మీకు సమాధానం చెప్పి మీ స్థాయి పెంచడం ఇష్టం కూడా లేదు.. కానీ రాజకీయాలలో ఉన్నాము. సమాధానం చెబుతున్నాం. కూటమి అధికారంలోకి వచ్చాక నియోజక వర్గంలో మా శాసన సభ్యురాలు 40 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేశారు .మరో పది కోట్ల రూపాయలతో ప్రస్తుతం నియోజకవర్గ%శీ%లో అభివృద్ధి పనులు చేస్తున్నారు..బిటి రోడ్లు వేశారు.సీసీ రోడ్లు వేస్తున్నాం గోశాలలు నిర్మిస్తున్నారు. అంగన్వాడీ భవనాలను నిర్మిస్తున్నారు.. ఆసుపత్రులను అభివృద్ధి చేస్తున్నారు...పాఠశాలలో మౌలిక వసతులు కల్పిస్తున్నారు... పెన్షన్లు సమయానికి ఇవ్వగలుగుతున్నాం.. అన్నా క్యాంటీన్ ద్వారా కడుపు నిండా పేదలకు ఆహారం పెడుతున్నాం... తల్లికి వందనం ఎంతమంది పిల్లలు ఉంటే అంతమందికి ఇస్తున్నాము.. త్రాగునీరు సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగింది.. రైతులకు సాగునీరు అందించేందుకు నదుల అనుసంధానం జరుగు తుంది.. పోలవరం,అమరావతి ఇలా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి.. యువతకి డీఎస్సీ ద్వారా ఉద్యోగాలు రాబోతున్నాయి.. పరిశ్రమలు ప్రాజెక్టులు ద్వారా ఉపాధి అవకాశాలు రాబోతున్నాయి..ఉద్యోగులకు సమయానికి జీతాలు అందుతున్నాయి...ఇంతకంటే ఏం చేయాలి.. త్వరలోనే సూపర్ సిక్స్ పథకాలను నూటికి నూరు శాతం అమలు చేస్తామని మా నాయకులు ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు చెబుతున్నారు. ఈ సారి మాట్లాడితే సమాధానం ఇంకా తీవ్రంగా ఉంటుందని హెచ్చరిస్తూ మాట్లాడే ముందు ఆలోచించి మాట్లాడాలి అని మురళీ రాజు ని కోరుతున్నాము

## అడవిలో పసిబిడ్డ (మగ)

### పసిబిడ్డకు చింతూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స అందిస్తున్న వైద్యులు.

### - స్థానిక విఆర్ పురం పోలీస్ స్టేషన్ లో కేసునమోదు.

ప్రజాభూమి,వి.ఆర్.పురం



మండలంలోని కుందులూరు సబ్ సెంటర్ పరిధిలో అప్పుడే పుట్టిన పసిబిడ్డను (మగ) కవర్లో పెట్టిన గుర్తుతెలియని వ్యక్తులు అడవిలోవదిలి వెళ్లిన దారుణమైన సంఘటన మండల పరిధిలో శుక్రవారం జరిగింది. వివరాల్లోకి వెళ్తే మండల కేంద్రంలోని రేఖపల్లి పి.హెచ్.సి పరిధిలోని కుందులూరు సబ్ సెంటర్ పరిధిలో కొక్కెరగూడెం గ్రామం వద్ద అటవీ ప్రాంతంలో ఒక ప్లాస్టిక్ కవర్లో పెట్టి ఒకచేట్టుకు కట్టి పసి కందును ఉంచి గుర్తు తెలియని వాళ్ళు వదిలి వెళ్ళిపోయారు. అటుగా వెళ్ళే కొందరి వ్యక్తుల ద్వారా ఈవిషయం తెలియడంతో! ఈసంఘటన వెలుగు చూసింది. స్థానిక సబ్ సెంటర్ ఏ.ఎన్.ఎం,లు, కనకమ్మ, చంద్రమ్మ,లు హుటాహుటిన చింతూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా, అక్కడి వైద్యులు చికిత్స అందిస్తున్నారని స్థానిక ఎస్ఐ సత్యనారాయణ తెలిపారు. ఈమేరకు స్థానిక పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

## భారతీయ ప్రాచీన సాంప్రదాయ అమూల్య బహుమతి యోగా
## కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



ప్రజాభూమి అమలాపురం

భారతీయ ప్రాచీన సాంప్ర దాయం యొక్క అమూల్య బహుమతి అయిన యోగ శారీరక ,మానసిక శ్రేయస్సును పెంపొందించడానికి అత్యంత విశ్వసనీయ మార్గాలలో ఒకటి గా ఉద్భవించిందని అంబెద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ అన్నారు. శనివారం ఉదయం ఉద్యోగులు సిబ్బం దితో స్థానిక బాలయోగి స్టేడియం నందు యోగ మాస్టర్ ట్రైనీస్ ద్వారా యోగాంధ్ర ట్రయల్ మాక్ డ్రిల్ నిర్వహించారు.యోగాంధ్ర మాస్టర్ ట్రైనీలు యోగా సనాలు వేస్తూ అందరితో యోగాసనాలు వేయించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతిరోజు యోగా సాధన చేసి శారీరక మానసిక ఆరోగ్యం పొందా లని, యోగా సాధనకు రూపాయి ఖర్చు అవసరం లేకుండా చిన్నపాటి స్థలంలో సాధన చేస్తూ ప్రయోజనం పొందవచ్చునన్నారు. యోగా సాధన ద్వారా శారీరక శక్తి మెరు గుపడుతుందన్నారు. ఆరోగ్యానికి మేలు చేసే యోగ అభ్యా సంతో ప్రతి ఒక్కరిని భాగస్వామ్యం చేయడమే లక్ష్యంతో ప్రభుత్వం యోగా ఆంధ్ర కార్యక్రమాన్ని నెల రోజుల పాటు ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. భారత సంస్కృతిలో భాగమైన యోగాను ప్రతి ఇంటికి చేరువచేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తో%శీ%ద న్నారు. యోగాంధ్ర ప్రతిజ్ఞ జిల్లా కలెక్టర్ ఉద్యోగులు సిబ్బంది చేత చేయించారు ఈ కార్యక్రమంలో డిఆర్ఓ రాజకుమారి కలెక్టరేట్ పరిపాలన అధికారి కాశీ విశ్వేశ్వరరావు స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పి కృష్ణమూ ర్తి జిల్లా వ్యవసాయ అధికారి బోసు బాబు, జిల్లా పశుసం వర్ధక శాఖ అధికారి వెంక ట్రావు, ఆయుష్ వైద్యాధి కారిణి కె విజయ్ కుమారి యోగా మాస్టర్లు, ట్రైనీలు వికాస జిల్లా మేనేజర్ జి రమేష్ ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు

## ప్రసిద్ధిగాంచిన శ్రీ క్షణముక్తేశ్వర స్వామి వారి ఆలయంలో పట్టపగలే చోరీ

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా అయినవిల్లి శ్రీ క్షణ ముక్తేశ్వర స్వామి ఆలయంలో పట్టపగలే చోరి జరిగింది. ముఖ మండప ద్వారం తాళాలు, గర్భగుడిలో ఉన్న ట్రంక్ పెట్టె తాళం పగలగొట్టిన అగంతకుడు బంగారం వెండి అభరణాలు అపహరించారు.ఇది అర్చకులు గమనించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటనా స్థలాన్ని ఎస్సై హరి కోట శాస్త్రి గన్నవరం సిఐ భీమరాజు పరిశీలించారు. పోలీసులు రంగంలోకి దిగి క్లూస్ టీం రప్పించి వేలి ముద్రలు ఆధారాలు సేకరించారుఆధారాలు తెలియకుండా సీసీ కెమెరాలకు విభూది పూసి అగంత కులు చోరీకి పాల్పడ్డారన్నారు. 66 గ్రాముల బంగారం, ఒక కేజీ వెండి అపహరణకు గురైనట్లు పోలీసులు నిర్ధారించారు. ఆలయ చరిత్రలో ఎన్నడూ ఇలా జరగలేదని పగడ్బంది ఊహరచనతో అగంతకులు దోపిడికి పాల్పడ్డారని భక్తులు స్థానికులు తెలిపారు.

## హసన్ బాధలో యోగాంధ్ర ట్రైల్ రన్
### ప్రతినిత్యం యోగని దినచర్యగా అలవర్చుకోవాలి: సర్పంచ్ సతీష్ రావు పిలుపు.

ప్రజాభూమి,రామచంద్రపురం.




ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విశాఖపట్నం విచ్చేయుచున్న సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా చేయుచున్న యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా హసన్ బాధ గ్రామంలో గ్రామ సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో శనివారం యోగాంధ్ర ట్రైయల్ రన్ నిర్వహించారు.ఈ కార్యక్రమం ద్వారా గ్రామంలో ఆరు వేదికలు ఏర్పాటు చేసి విజయవంతం చేశారు ,సచివాలయం సిబ్బంది గ్రామస్థులచే యోగా చేయించగా, మెడిటేషన్ టీచర్ యర్రంశెట్టి మంగా రత్నం వారిచే మెడిటేషన్ పై అవగాహన కల్పించారు.యోగా శారీరక మానసిక ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, ప్రతిరోజు యోగా చేయటం ప్రజలందరికీ దినచర్యలో భాగం కావాలని ఈసందర్భంగా సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు పిలుపునిచ్చారు, అనంతరం గ్రామంలో యోగాంధ్ర అవగాహన ర్యాలీ, నిర్వహించి గ్రామంలో పలుచోట్ల మొక్కలు నాటి ఉన్నారు, కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కాశీ రాకేష్ కుమార్, సచివాలయ సిబ్బంది, పంచాయతీ, రెవిన్యూ సిబ్బంది, హెల్త్ డిపార్ట్మెంట్,జెడ్పీపి హై స్కూల్ విద్యార్థులు,డ్వాక్రా సిబ్బంది,మహిళలు ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య సేవలు అందాలంటే అడుసు తొక్కవలసిందేనా...?

ప్రజాభూమి అమలాపురం



అంబేద్కర్ కోనసీమ జిల్లా అల్లవరం అసుపత్రికి వెల్లాలంటే అడుసు తొక్కవలసిందేన ని ఆ ప్రాంత ప్రజలు అసహనం వ్యక్తపరిచారు. అల్లవరం లో ఒకేచోటున ప్రభుత్వ కార్యాలయాలు ప్రారంభించారు. పిహెచ్సి ఆసుపత్రికి వెళ్లె మార్గంలోనే తహశీల్దార్ వెలుగు గ్రంధాలయం ఆర్బికె వంటి కార్యాలయాలు ఉన్నాయి. ఆసుపత్రి వరకు ఉన్న రహదారి బురద మయంగా మారి గోతులుతో ప్రయాణించలేని విధంగా మారింది. చినుకు పడితే చాలు అడుసు తొక్కి వెళితేనేగాని చికిత్స జరగదు.ఈమార్గం వెంబడి ప్రభుత్వ కార్యాల యాలకు వెళ్లె సామాన్య ప్రజలు అడుసు తొక్కి వెళ్ల లేక స్వంత పనులు మానుకుంటున్నారు అల్లవరం లో 30 పడకల అసుపత్రికి వెళ్లేదారి అధ్వాన్న పరిస్థితిని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినాపట్టించుకునే నాధుడే కరువ య్యాడని ఆ ప్రాంతవాసులు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు. ఆసుపత్రికి వస్తు ఒక వైద్యురాలే కాలు జారి పడిన సంఘటన అందరిని ఆవేదనకు గురిచేసింది. ఇదే మార్గంలో పలు మండల స్థాయి ప్రభుత్వ కార్యా లయాలు ఉన్నందున నిత్యం ప్రయాణీకుల రద్దీ ఉండగా చిన్న చిన్న ప్రమాదాలు కూడా జరుగుతునే ఉన్న పట్టించుకోవడం లేదని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులుస్పందించి వర్షాలు పడక ముందే తాత్కాలికంగా రోడ్డు నిర్మాణపనులు చేపట్టాలని ఆ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

## హసన్ బాధలో మొక్కలు నాటించిన సర్పంచ్ సతీష్ రావు

ప్రజాభూమి,రామచంద్రాపురం.



వికసిత భారత అమృత కాలం,సుపరిపాల, సేవ, పేదల సంక్షేమానికి 11 సంవత్సరములు, కార్యక్రమంలో భాగంగా శనివారం రామచంద్రపురం మండలం హసన్ బాద గ్రామంలో సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆద్వర్యంలో గ్రామంలో ఆరు ప్రాంతాలలో గ్రామస్థులచే యోగా, మెడిటేషన్ చేయించి, గ్రామ వీధులలో సమావేశాలు నిర్వహించి 11 ఏళ్ల మోడీ ప్రభుత్వం సంకల్పంతో సహకారం,వికసిత భారత్ సంకల్ప ప్రతిజ్ఞ చేయించడం జరిగింది.అదేవిధంగా గ్రామస్థులచే సర్పంచ్ నాగిరెడ్డి సతీష్ రావు ఆధ్వర్యంలో దగ్గరుండి మొక్కలను నాటించారు. వికారం కార్యక్రమంలో పలువురు బిజెపి శ్రేణులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

## ద్రాక్షారామం శ్రీ భీమేశ్వర స్వామి అన్నదాన ట్రస్ట్ కు 51 వేల116 విరాళం

ప్రజాభూమి,రామచంద్రపురం.



దక్షిణ కాశీ గా విరాజిల్లుతున్న శ్రీ మాణిక్యాంబ సమేత భీమేశ్వర స్వామి అన్నదానం ట్రస్ట్ కు భక్తులు 51 వేల 116 రూపాయలు విరాళం అందజేశారు ఈ మేరకు శనివారం తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి వాస్తవ్యులు శ్రీపాద లక్ష్మీ నరసింహ మూర్తి శ్రీ ద్రాక్షారామ శ్రీ మాణిక్యంబ సమేత శ్రీ భీమేశ్వర స్వామి వారి నిత్య అన్నదాన ట్రస్ట్ కు దివంగత శ్రీపాద కామశాస్త్రి సూర్యకాంతం పేరు మీద 51,116 రూపాయలు విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో చండీ హెూమదారులు జుత్తుక చిన్నా , పారాయణ దారులు మేడవరపు శ్రీరామ్ శర్మ ,తదితరులు పాల్గొన్నారు.

## నేడు చేయూత సంస్థ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు

### రక్తదానం చేసిన వారికి లక్ష రూపాయల ఇన్సూరెన్స్ బీమా.

ప్రజాభూమి,రామచంద్రపురం.



రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ సమక్షంలో విభిన్న సేవా కార్యక్రమాలలో విశిష్ఠ సేవలు అందిస్తున్న చేయూత సంస్థ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బిసి, ఓబీసీ ఉద్యోగుల సంఘం సహకారంతో ఈ నెల 15 న ఉదయం 9 గంటల నుంచి రామచంద్రపురంలోని బలుసు కళ్యాణమండపంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు మంత్రి సుభాష్ కార్యాలయం ఒక ప్రకటనలో తెలిపింది. అనంతరం తల్లిదండ్రులు కోల్పోయిన చిన్నారుల చదువు నిమిత్తం దత్తత కార్యక్రమం, ప్రాణాంతక వ్యాధితో బాధపడుతున్న 40 మంది చిన్నారులకు పౌష్టిక ఆహార కిట్స్ పంపిణీ జరుగుతుంది. ముఖ్యంగా ఈ రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన వారికి లక్ష రూపాయల ఇన్సూరెన్స్ సర్టిఫికెట్ సుభాష్ చేతుల మీదుగా ఇవ్వడం జరుగుతుంది. ప్రతి ఒక్కరు రక్తదానం చేసి ముగ్గురు ప్రాణాలను కాపాడటమే కాకుండా మీ యొక్క ఆరోగ్య భద్రతను కూడా కాపాడు కోవాలని ఈ సందర్భంగా మంత్రి కార్యాలయం పేర్కొంది. మరిన్ని వివరాల కోసం- 86397 27476 నెంబర్ లో సంప్రదించాలని కోరింది.

## జిల్లాలో 2100 ఎకరాలలో పండ్ల తోటల పెంపకానికి ప్రోత్సాహం

### దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేదీ జూన్ 25
### మూడు సంవత్సరాల పాటు నిర్వహణ ఖర్చులు ప్రభుత్వమే చెల్లిస్తుంది
### తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి



ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం

తూర్పు గోదావరి జిల్లా పరిధిలో పొలములలో పండ్ల తోటల పెంపకం చేపట్టే ఆసక్తి కలిగిన సన్న, చిన్నకారు రైతులకు చేయూత నివ్వడం కోసం పి ఓ ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో 2100 ఎకరములు లక్ష్యంగా నిర్ణయిచడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలియచేసారు.మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా పండ్ల తోటల పెంపకం చేపట్టుటకు జిల్లాలోని అర్హులైన సన్న / చిన్న కారు రైతుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. పూర్తి వివరాలు, తగిన సూచనలు సలహాలు కోసం మీ మండల పరిధిలోని హార్టికల్చర్ అధికారి సంప్రదించాలని సూచించారు. గత ఆర్థిక సంవత్సరం 2024-2025 లో 500 ఎకరములు లక్ష్యంగా నిర్ణయయించగా , లక్ష్యాలను మించి తూర్పు గోదావరి జిల్లాలో 643 ఎకరములలో పండ్ల తోటల పెంపక చేపట్టడమైనదన్నారు.తూర్పు గోదావరి జిల్లాలో పండ్ల తోటల పెంపకాన్ని ప్రోత్సాహం అందించడం కొరకు మామిడి, జీడిమామిడి, ఆయిల్ పాం, డ్రాగన్ ఫ్రూట్, నిమ్మ, బత్తాయి, కొబ్బరి, సపోటా, సీతాఫలం, కోకో వంటి తదితర 26 రకాల పండ్ల తోటల పెంపకం నకు అనుమతించడం జరిగిందన్నారు. మూడు సంవత్సరముల నిర్వహణ ఖర్చును రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులకు ఉచితంగా చెల్లించనున్నట్లు తెలిపారు. రైతులకు కల్పించే లబ్ది కింద వివిధ రూపములలో లబ్దిదారునకు పండ్ల రకములను బట్టి ఒక ఎకరానికి 3 సంవత్సరాలకు రూ.68,103/- నుండి రూ .2,51,226/- వరకు లబ్ది చేకూరే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు.జూన్ 25 వ తేది లోపు రైతులు తమ దరఖాస్తులను ఆ గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్/ గ్రామ పంచాయితీ కార్యదర్శి లేదా మండల పరిషత్ కార్యాలయము నందు అందజేయలన్నారు.అర్హులైన లబ్దిదారులు అందరు దరఖాస్తు చేసుకొని మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకమును ద్వారా చేపట్టుతున్న పండ్ల తోటల పెంపకం పని ని రైతులు సద్వినియోగం చేసుకోనవలసినదిగా డ్వామా పిడి ఎమ్ నాగమల్లేశ్వర రావు తెలియ చేశారు.

## జగన్ అంటే ఓ నమ్మకం చంద్రబాబు అంటే మోసం హామీలు నెరవేర్చకుండా చేశామనడం దారుణం

### పుస్తక ఆవిష్కరణలో మాజీ ఎంపీ భరత్

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



సూపర్ సిక్స్ హామీలు అయిపోయాయి ఇక ఎవరైనా అడిగితే మీ నాలుకలు కట్ చేస్తామని ముఖ్యమంత్రి హెూదాలో ఉండి చంద్రబాబు మాట్లాడ్డం దారుణమని మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ వాపోయారు. హామీలు నెరవేర్చకుండా చేశామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. జగన్ అంటే ఓ నమ్మకం, చంద్రబాబు అంటే మోసం పేరిట కూటమి ప్రభుత్వ ఏడాది పాలనా వైఫల్యాలపై పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆవిష్కరించిన పుస్తకాన్ని జిల్లాస్థాయిల్లో ఆవిష్కరణలో భాగంగా స్థానిక బాలాజీపేటలోని వైసిపి జిల్లా కార్యాలయంలో శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీ భరత్ మాట్లాడుతూ ఉచిత ఇసుక అని చెప్పి ఇంతకు అమ్ముతున్నారో అందరికీ తెలిసిందేనన్నారు. మద్యం ఏరులై పారుతోందని, 60వేల బెల్ట్ షాపులు నడుస్తున్నాయని ఆయన విమర్శించారు. 89లక్షల మంది పిల్లలకు తల్లికి వందనం ఇస్తామని చెప్పి ఎంతమందికి ఇస్తున్నారని ఆయన ప్రశ్నించారు. 50 ఏళ్లు దాటిన బిసి మహిళలకు పెన్షన్ ఇస్తానన్నారు కదా ఎక్కడ ఇచ్చారని భరత్ నిలదీశారు. దాదాపు 60లక్షలమంది బిసి ఎస్సీ మహిళలు ఉన్నారని అయన అన్నారు. అలాగే 18ఏళ్ళు దాటిన మహిళలకు 18,500 రూపాయలు ఇస్తామని చెప్పి ఎక్కడ ఇచ్చారన్నారు. రైతులభరోసా 20వేలు ఇస్తామని చెప్పి ఎక్కడ ఇచ్చారని భరత్ నిలదీశారు. కూటమి ప్రభుత్వంలో గిట్టుబాటు ధరలేక రైతులంతా కుదేలై పోయారన్నారు. ధాన్యం రైతులు గానీ, పొగాకు రైతులు గానీ, ప్రత్తి రైతులు గానీ, పసుపు రైతులు గానీ, మిర్చి రైతులు గానీ, చివరకు ఆక్వా రైతులు గానీ ఎవరు బాగున్నారని భరత్ ప్రశ్నించారు. రాష్ట్రంలో ఏ రంగం బాగోలేదని, రాష్ట్రం అతలాకుతలం అయిందని భరత్ విమర్శించారు. ఆనాడు జగన్మోహన్ రెడ్డి కరకట్ట కట్టకపోయి ఉంటె వరదలకు విజయవాడ, రాజధాని పరిస్థితి ఎలా ఉండేదో ఊహించుకోవాలన్నారు. జగన్ హయాంలో నాడు నేడు లాంటి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన విషయం గుర్తుంచుకోవాలని అన్నారు. సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను జగన్మోహన్ రెడ్డి చిత్తశుద్ధితో చేసారని భరత్ అన్నారు. అందుకే జగన్ నమ్మకానికి ప్రతీక అన్నారు.

## విమాన ప్రమాద మృతులకు మాజీ ఎంపీ భరత్ సంతాపం

ప్రజా భూమి ప్రతినిధి రాజమహేంద్రవరం



అహ్మదాబాద్ విమాన ప్రమాద మృతులకు మాజీ ఎంపీ, వైసిపి రాష్ట్ర అధికార ప్రతినిధి మార్గాని భరత్ రామ్ సంతాపం తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. స్థానిక వి ఎల్ పురం, మార్గాని ఎస్టేట్స్ లోని వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ సిటీ కార్యాలయంలో శనివారం ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విమాన ప్రమాద మృతులకుసంతాపంగా రెండు నిముషాలు మౌనం పాటించారు. ఈసందర్భంగా భరత్ మాట్లాడుతూ ఈ దుర్ఘటన అందరి హృదయాలను కలిచివేసిందన్నారు. ఉభయ రాష్ట్రాల బిసి జేఏసీ చైర్మన్ మార్గాని నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పల్లపు ప్రాంతాలు నీటమునిగకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తాం

- ఏ పార్టీ వారు ఉన్నా అక్కడ అభివృద్ధి చేయడమే మా ధ్యేయం
- వైసీపీ పాలనలో చేసిన తప్పులు కూటమి చేయదు
- ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

ప్రజా భూమి ప్రతినిది రాజమహేంద్రవరం :



నగరంలోని పల్లపు ప్రాంతాలు నీట మునగకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) హామీ ఇచ్చారు. స్థానిక 22వ డివిజన్ వంకాయల వారి వీధిలో జరుగుతున్న డ్రైనేజీ, మ్యాన్ హెూల్స్ అభివృద్ధి పనులను స్థానిక టీడీపీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు మాట్లాడుతూ ఇటీవల కురిసిన వర్షాలకు ఈ ప్రాంతంలో డ్రైనేజీలో చెత్త చెదారం బాగా పేరుకుపోయాయన్నారు. దాని వల్ల సదరు డ్రైనేజీలో మురుగునీటి ప్రవాహానికి ఆటంకం ఏర్పడి ప్రజలు, వ్యాపారులు ఇబ్బంది పడ్డారని తెలిపారు. ఆ విషయాన్ని స్థానిక టీడీపీ నాయకుల ద్వారా తెలుసుకుని గతంలోనే పరిశీలించి ఆ డ్రైనేజిని వెడల్పు చేయాలని అధికారులకు సూచించడం జరిగిందన్నారు. నగరంలో ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని గొప్పలు చెప్పబోమని, ఆ తర్వాత సమస్య ఎదురైతే ఏం చేయాలనేది ఇంజనీరింగ్ అధికారులతో చర్చిస్తున్నట్లు ఆయన చెప్పారు. గత ఐదేళ్ళవైసీపీ పాలనలో చేసిన తప్పులు కూటమి ప్రభుత్వం చేయదని అన్నారు. గతంలో వారు అభివృద్ధి పనులు చేయాలంటే ఆ ప్రాంతంలో టీడీపీ వారు అధికంగా ఉన్నారనే సాకుతో పనులు చేసేవారు కాదని, అలాగైతే నగరంలో మూడు వంతులకు పైగా టీడీపీ వారే ఉన్నారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. ఇప్పుడు తాము అక్కడ వైసీపీ వారా, టీడీపీనా కాంగ్రెస్ వారా అని చూడకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ఎందుకంటే వారు నియోజకవర్గ ప్రజలని ఆయన స్పష్టం చేశారు. నగరంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేయడమే ధ్యేయంగా పని చేస్తున్నామని ఆయన తెలిపారు. కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఆయన వెంట ఉన్నారు.

## మున్సిపాలిటీ ఇంజినీరింగ్ కార్మికులకు పీ డీ ఎస్ యూ మద్దత్తు

### 27 రోజుకు చేరిన కార్మికులు సమ్మె.

ప్రజాభూమి,రామచంద్రపురం.

రామచంద్రపురం మున్సిపాలిటీ కార్యాలయం వద్ద గత 27 రోజులు నుండి తమ న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని సమ్మె చేస్తున్న ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ ఇంజినీరింగ్ వర్కర్స్ యూనియన్ కు పీ డీ ఎస్ యూ విద్యార్థి సంఘం తమ మద్దతు ప్రకటించింది. ఈమేరకు శనివారం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పీ డీ ఎస్ యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. సిద్ధూ, పీ.డీ.ఎస్.యూ నాయకులుకె . సురేష్ తదితరులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 14వేల మంది మున్సిపల్ ఇంజనీరింగ్ విభాగం కార్మికులు గత 27 రోజులు నుండి సమ్మె చేస్తున్నారని మున్సిపాలిటీలో అత్యవసర విభాగమైన నీటి సరఫరా ,వీధి దీపాల కార్మికులు కనీస వేతనం



టెక్నికల్ కార్మికులకు 15 వేల రూపాయలు నుండి 29,200 వేల రూపాయలు నుండి పెంచాలని, నాన్ టెక్నికల్ కార్మికులకు 24,500 రూపాయలకు పెంచాలని, 15 సంవత్సరాలు పైబడిన కార్మికులను పర్మినెంట్ చేయాలని, విధి నిర్వహణలో మరణించిన కార్మికునికి 10 లక్షల రూపాయలు ఎక్స్ గ్రేషియా, కుటుంబం లో ఒక్కరికి ఉద్యోగం ఇవ్వాలని. సంక్షేమ పథకాలు అమలు చేయాలని, దీర్ఘకాలిక జబ్బులకు గురైన వారికి మెరుగైన కార్పొరేట్ వైద్యం అందించాలని, పెంచిన 10 గంటల పని దినాన్ని రద్దు చేయాలని. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కూటమి ప్రభుత్వం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు 27 రోజులు నుండి సమ్మె చేస్తున్నా సమ్మె పరిష్కరించకపోవడంసిగ్గుచేటన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో రామచంద్రపురం మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు జి. ఎస్. శ్రీనివాస రావు, వి. శ్రీనివాస్. జి. ప్రసాద్, బి. రాజు, ఎమ్. భాగ్యరాజు పాల్గొన్నారు.



ప్రజాభూమి


## యోగాంధ్ర మాక్ డ్రిల్ నిర్వహించిన ఇన్చార్జి ఎంపిడిఓ మల్లికార్జున



ప్రజాభూమి:బ్రహ్మంగారిమఠం

బ్రహ్మంగారిమఠం మండల కేంద్రమైన శ్రీ వీరబ్రహ్మేంద్ర టూరిజం పార్కు నందు ఉండే ధ్యాన మందిరంలో ఇన్చార్జి ఎంపిడిఓ మల్లికార్జున ఆధ్వర్యంలో మాస్టర్ ట్రైనర్ పత్తి సురేష్ ఘనంగా మాక్ డ్రిల్,యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యోగా చేయడం వల్ల మానసిక ఉల్లాసమే కాకుండా, ఆరోగ్యానికి మేలు జరుగుతుం దన్నారు. పిల్లల్లో మెమరీ పెరుగుతుందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మండల టిడిపి ఉపాధ్యక్షుడు శీలం నరసింహ గౌడ్,ఎంఈఓలు పుల్లయ్య,వెంకటేశ్వర్లు,హెచ్ఎం ప్రతాప్ రెడ్డి,సచివాలయ మరియు వెలుగు ఉద్యోగులు, ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధులకు అన్నదానం



ప్రజాభూమి, పులివెందుల(లింగాల)

లింగాల మండలం ఇప్పట్ల గ్రామ సమీపంలో ఉన్న శ్రీ లీలావతి చారిటబుల్ ట్రస్ట్ వృద్ధాశ్రమంలో బొజ్జా మధుసూదన్ రెడ్డి జ్ఞాపకార్థం ఆయన సోదరుడు బొజ్జా మల్లికార్జున్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ తన సోదరుడు జ్ఞాపకార్థం ప్రతి ఏటా ఏదో ఒక సేవా కార్యక్రమాన్ని చేపడుతూ వస్తున్నామని అందులో భాగంగా ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు .ఈ కార్యక్రమంలో బొజ్జా మల్లికార్జున్ రెడ్డి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ జీవితానికి యోగ ఎంతో అవసరం
### యోగా చేద్దాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



ప్రజాభూమి పులివెందుల టౌన్

మానవ జీవితానికి యోగా ఎంతో అవసరమని, యోగా చేసి ఆరోగ్యాన్ని కాపాడుకుందామని, మనం ఆరోగ్యంగా ఉండడం కోసం ప్రతి ఒక్కరూ రోజు యోగాసనాలు చేయాలని ఆర్డీవో చిన్నయ్య అన్నారు. శనివారం ఈ నెల 21 న అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల్లో యోగాభ్యాసం పై అవగాహన కార్యక్రమాన్ని వైయస్సార్ హాకీ క్రీడా మైదానంలో మున్సిపల్ కమిషనర్ రాముడు అధ్యక్షతన యోగా గురువు వెంకటరామి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆర్డీఓ చిన్నయ్య హాజరై యోగాసనాలు వేశారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నెల రోజుల యోగాంధ్ర కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. యోగా చేయడం కోసం చిన్నారుల నుండి సుమారు 50 నుండి 60 ఏళ్ళ వయస్సు వారు కూడా తమ ఆరోగ్యం కోసం ప్రతి రోజూ యోగాసనాలను చేయాలన్నారు. యోగా ఆరోగ్యానికి చాలా మంచిదన్నారు. ఉచిత యోగా శిక్షణకు హాజరైన ప్రజలు సచివాలయ ఉద్యోగులు మరొకరికి యోగాపై అవగాహన కల్పించి యోగ విశిష్టతను తెలియపరచాలని ఆయన కోరారు.


## రక్తదానం తోనే ఆరోగ్యవంతమైన జీవితం: డాక్టర్ రాజేశ్వరి



ప్రజాభూమి పులివెందుల టౌన్

యువత స్వచ్ఛందంగా రక్తదానం చేయడం తోనే ఆరోగ్యవంతమైన జీవితం సాధ్యం అవుతుంది అని రక్తనిధి మెడికల్ అధికారి డాక్టర్ రాజేశ్వరి అన్నారు. ప్రపంచ రక్తదాతల దినోత్సవం సందర్భంగా పులివెందుల ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి లోని రక్తనిధి కేంద్రం లో రక్తదాన శిబిరం శనివారం ఏర్పాటు చేశారు. ఈ రక్తదాన శిబిరం లో 30 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన దాతలకు ప్రశంసా పత్రాలు అందజేసి ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 18 సంవత్సరాలు వయసు నిండి 45 కేజీల బరువు ఉన్న ప్రతి ఒక్కరు రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, యువత సామాజిక సేవా బాధ్యత తో రక్తదానం చేయడం అలవరచుకోవాలని, స్వచ్ఛందంగా ఏడాదికి 3 సార్లు అయినా రక్తదానం చేసే వారికే ఆరోగ్యకరమైన జీవితం సాధ్యం అవుతుంది అన్నారు. ఈ కార్యక్రమం లో స్టాఫ్ నర్స్ లు లత, అపర్ణ, రక్తనిధి కౌన్సిలర్ రజిని, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యం
### - టిడిపి జిల్లా కార్యదర్శి జయరామి రెడ్డి



ప్రజాభూమి, వేంపల్లె

ప్రజా సంక్షేమమే రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వ లక్ష్యమని టిడిపి జిల్లా కార్యదర్శి సింగారెడ్డి జయరామిరెడ్డి అన్నారు. తల్లికి వందనం హామీని నెరవేర్చిన సందర్భంగా లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధితో పాటు రాష్ట్ర ప్రజలు సుభిక్షంగా ఉండాలన్న సంకల్పంతో ఏపి సిఎం చంద్రబాబు నిరంతరం శ్రమిస్తున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రగతి చంద్రబాబుతోనే సాధ్యమన్నారు. తల్లికి వందనం కింద 67.27 లక్షల మంది విద్యార్థులకు రూ. 8745 కోట్లు సాయం అందించారని, అన్నమయ్య జిల్లాలోని కలకడ గ్రామంలో ఒకే ఉమ్మడి కుటుంబ 12 మంది విద్యార్థులకు, కడప జిల్లాలోని వేంపల్లె మండలంలో ఒకే కుటుంబానికి చెందిన 5 మంది విద్యార్థులకు ఈ సాయం అందినట్లు వెల్లడించారు. గత వైకాపా పాలనలో కేవలం ఒక విధ్యార్థికి మాత్రమే మంజూరు అయ్యేదన్నారు.నేడు కూటమి పాలనలో ఎంతమంది విధ్యార్థులుంటే అంత మందికి ఈ పథకం అమలవుతుం దన్నారు. దీనిపై ఆయన సిఎం చంద్రబాబుకు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌కు కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆటోలలో అధికలోడు ప్రమాదకరం
### వాహనదారులు తప్పనిసరి లైసెన్సులు కలిగి ఉండాలి సిఐ చాంద్ భాషా



ప్రజాభూమి, పులివెందుల

ఆటో వాహనదారులు ప్యాసింజర్లను అధికలోడు వేసుకోకూడదని, వాహనదారులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలని సీఐ చాంద్ భాష , ఎస్సై విష్ణు నారాయణ లు అన్నారు. శనివారం అంబక పల్లె రింగ్ రోడ్డులో వారు సిబ్బందితో కలిసి వాహనాలను తనిఖీ నిర్వహిం చారు. లైసెన్సులు లేని వారికి జరిమానా విధించా రు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ వాహనదా రులు తప్పనిసరిగా లైసెన్సులు కలిగి ఉండాలన్నా రు. ఇంటి నుండి బయటకు వచ్చేటప్పుడు బండి లో లైసెన్సులు తప్పనిసరిగా ఉంచుకోవాలన్నారు. ప్రతి ఒక్క వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. మైనర్ బాలుర్లకు వాహనాలు ఇవ్వకూడదన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి పాలాభిషేకం



ప్రజాభూమి, వేంపల్లె

తల్లికి వందనం కింద డబ్బులు పడడంతో ఎన్డీఏ కూటమి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చిత్ర పటానికి విద్యార్థుల తల్లిదండ్రులు పాలాభిషేకం చేపట్టారు. శనివారం స్థానిక హరిజనవాడలోని కమ్యూనిటీ హాలులో కూటమి సిఎం చంద్రబాబు చిత్ర పటానికి మహిళాలు, విద్యార్థులు పాలాభిషేకం చేయడంతో పాటు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టిడిపి మండల కన్వీనర్ రామమునిరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను సిఎం చంద్రబాబు నాయుడు విద్యార్థుల తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాకు తల్లికి వందనం డబ్బులను వేయడం జరిగిందని చెప్పారు. తల్లికి వందనం డబ్బులు పడడంతో మహిళాలు చాలా సంతోషంగా ఉన్నారని చెప్పారు. విద్యార్థుల చదువులు కోసం డబ్బులను ఖర్చు చేసుకోవాలని కోరారు. గతంలో వైసిపి ప్రభుత్వం కుటుంబంలో ఒక్క విద్యార్థికి మాత్రమే అమ్మ ఒడి వేసేదని కాని కూటమి ప్రభుత్వం ఇంట్లో 5 మంది ఉండి పాఠశాలకు వెళ్లే వారందరికి తల్లికి వందనం వేస్తామని చెప్పిన హామీని చంద్రబాబు నేర వేర్చారని చెప్పారు. చంద్రబాబును మహిళాలు అందరూ గుర్తు పెట్టుకోవాలని కోరారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను మాట ప్రకారం నేరవేర్చేందుకు చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు చెప్పారు. మహిళాలు అందరూ కలిసి సిఎం చిత్ర పటానికి పాలాభిషేకం చేయడం సంతోషంగా ఉందన్నారు. ఈకార్యక్రమంలో టిడిపి నేతలు పాపిరెడ్డి, మహమ్మద్ ఇనాయతుల్లా వేమా కుమార్, వీరబద్ర, జబిబుల్లా, మడక శ్రీనివాసులు తో పాటు టిడిపి నేతలు, హరిజనవాడ మహిళాలు, చిన్నారులు పాల్గొన్నారు.

## తల్లికి వందనం నెరవేర్చిన కూటమి ప్రభుత్వం
### - భవిష్యత్తులో మరింత పటిష్టంగా ఇచ్చిన హామీలు నెరవేరుస్తాం
### - ఎన్డీఏ కూటమి నాయకులు



ప్రజాభూమి, వేంపల్లె

రాష్ట్రంలోని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తల్లికి వందనం హామీని నెరవేర్చిందని ఎన్డీఏ కూటమి నాయకులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. శనివారం వేంపల్లె పట్టణంలో లబ్ధిదారులతో కలిసి వారు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో కూటమి ప్రభుత్వం మరింత పటిష్టంగా ముందుకెళ్తూ ప్రజలకిచ్చిన హామీలు నెరవేరుస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు జీవి రమణ, పులివెందుల నియోజకవర్గ సమన్వయకర్త డా. హరీష్, సీనియర్ నాయకుడు డా. రవిశంకర్, బిజెపి జిల్లా ఉపాధ్యక్షురాలు పి.సుష్మా, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలి హరిప్రసాద్, జనసేన పార్టీ నాయకులు జయచంద్ర, శ్యామ్, మల్లిఖార్జున, మనోజ్, లక్ష్మణ్, దేవా తదితరులు పాల్గొన్నారు

## రజిని ట్రస్టు రక్త బంధం ట్రస్టు బృందానికి అవార్డు ప్రధానం చేసిన ఆర్ డి ఓ గుట్ట కేశవ నాయుడు




ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి

ధర్మవరం కి చెందిన రక్త బంధం ట్రస్టు వ్యవస్థాపకులు కన్నా వెంకటేష్ మాట్లాడుతూ, ప్రపంచ రక్త దాతల దినోత్సవ వేడుకలు సందర్భంగా అనంతపురం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ముఖ్య అతిథులు అనంతపురం ఆర్ డి ఓ గుట్ట కేశవ నాయుడు,ఏజీఎం పవర్ గ్రాండె వెంకన్న,అసిస్టెంట్ కమిషనర్ సెంట్రల్ జీఎస్టి డిపార్ట్మెంట్ సునంద రాజు, ఇండియన్ రెడ్ క్రాస్ చైర్పర్సన్, కాపు భారతి, ముఖ్య అతిథులుగా ఈ కార్యక్రమం పాల్గొని పలు సేవలు కొనియాడారు.భవిష్యత్తులో రక్త కొరత సమాజానికి మీ వంతు సహకారం అందించాలని ఈ సందర్భంగా తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో రక్త బంధం ట్రస్ట్ సభ్యులు కేత లోకేష్,చంద్రశేఖర్, సనప కిరణ్ కుమార్, భాగ్యలక్ష్మి, ఘనంగా సన్మానించడం జరిగింది ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సేవ సమితి సభ్యులు మరియు రక్తదాతలు సేవకులు తదితరులు పాల్గొనడం జరిగింది.




## డాక్టర్ సుధాకర్‌ని కలిసిన టిడిపి నాయకులు



ప్రజా భూమి ఒంటిమిట్ట:

ఒక నెలరోజుల పాటు యుఎస్ఎ లో పర్యటన ముగించుకొని రాజంపేటకు వచ్చిన డాక్టర్ సుధాకర్ గారికి శనివారం వాడు నియోజవర్గానికి చెందిన ఐదు మంది టిడిపి మాజీ మండల అధ్యక్షులు డాక్టర్ సుధాకర్ కు శుభాకాంక్షలు తెలపడం జరిగింది. నియోజవర్గంలో తీవ్రస్థాయిలో అసమ్మతి సెగ తీవ్ర స్థాయిలో రాసుకున్న నేపథ్యంలో సీనియర్ నేతైన డాక్టర్ సుధాకర్ ను కలవడం జరిగింది . ఈ సందర్భంగా మూడు నాలుగు వర్గాలుగా విడిపోయిన తెలుగుదేశం పార్టీ నాయకులను సమనీయపరిచే నాయకుడు లేక ఎవరి స్థాయిలో వారు పరస్పర విమర్శలు చేసుకుంటున్న నేపథ్యంలో ఒంటిమిట్ట మండలానికి చెందిన రాష్ట్ర మాజీ డైరెక్టర్ కొమర వెంకట నరసయ్య ఒంటిమిట్ట మాజీ అధ్యక్షుడు రాజంపేట టౌన్ మాజీ అధ్యక్షులు పరి గోపుల సంజీవరావు వాసిరెడ్డి వెంకటేశ్వర నాయుడు నాగిని నాగేశ్వర్ నాయుడు, రాష్ట్ర లీగల్ సెల్ కార్య నిర్వాహ కార్యదర్శి తరిగవుల లక్ష్మీనారాయణ సీనియర్ సీనియర్ నాయకుడు దెయ్యాల వెంకటరమణ, సీనియర్ కార్యకర్త సీనియర్ నాయకుడు వాసినేని సుబ్బయ్య, వ్యాయామ ఉపాధ్యాయుడు మరియు టిడిపి మైనార్టీ నేత షామీర్ భాష తదితరులు సీనియర్ నాయకులు డాక్టర్ సుధాకర్ తో చర్చించడం వ్యాప్తంగా నెలకొన్న అసమతి శకను తక్షణమాపి నాయకులు అందర్నీ ఒక తాటిపై తెచ్చేదానికి అధిష్టానం దృష్టి సారించాలని పై నాయకులు అధినేత శ్రీ చంద్రబాబు నాయుడు గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది. నియోజవర్గం చెందిన ఐదు మంది సీనియర్ నాయకులు నేడు రాజంపేటలో ఒక చోట సమావేశం కావడం విశేషం. అధిష్టానం తీసుకుంటుందో వేచి చూడాల్సి ఉంది.

## ఘనంగా ప్రపంచ రక్త దాతల దినోత్సవం




ప్రజాభూమి, అనంతపురము

ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ (ఐఆర్సిఎస్) అనంతపురం ఆధ్వర్యంలో వరల్డ్ బ్లడ్ డోనర్స్ డేను ఘనంగా జరుపుకున్నారు. వివిధ సేవా సంస్థలు, రక్తదాన శిబిరాల నిర్వాహకుల సేవలను గుర్తించి, సన్మానించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించారు. జాయింట్ కలెక్టర్ తరపున రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ గుత్తా కేశవ నాయుడు ఈ కార్యక్రమంలో పాల్గొని అవార్డు గ్రహీతలను సన్మానించారు. కార్యక్రమం మొదట ఎం/ఎస్ పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ సి ఎస్ ఆర్ సహాయంతో కొనుగోలు చేసిన ప్లేట్‌లెట్ అజిటేటర్, ఇంక్యుబేటర్‌లను ఆవిష్కరించారు. ఎం/ఎస్ మోబిస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ వారు అందించిన పరికరాలు ప్రారంభించారు. అనంతరం ప్రత్యేక అవార్డులను అమిలినేని సురేంద్ర బాబు (కల్యాణదుర్గం ఎమ్మెల్యే, సంవత్సరంలో 3,000 యూనిట్ల రక్తదానం), సి జి ఎస్ టి విభాగం (350 యూనిట్లు), ఎస్ఆర్ఐటి ప్రభుత్వ కళాశాల (జూనియర్ అండ్ యూత్ రెడ్ క్రాస్‌లో 100% నమోదు), విష్ణు ప్రియ (ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్, ప్రభుత్వ కళాశాల), సీనియర్ ఐ ఆర్ సి ఎస్ సభ్యుడు అలంబన జనార్ధన్‌లకు అందజేశారు. అనంతరం వివిధ స్వాత్యంత సంస్థలు, రక్త దాన సంఘాలు, సంస్థలు, కంపెనీలు, తదితర 81 రక్తదాన శిబిర నిర్వాహకులకు కృతజ్ఞతగా మెమెంటోలు బహుకరించారు. ఐ ఆర్ సి ఎస్ ఛైర్పర్సన్ కాపు భారతి మాట్లాడుతూ, "ఐ ఆర్ సి ఎస్-అనంతపురం" రాష్ట్ర స్థాయిలో మూడో స్థానంలో ఉందని, అందరి సహకారంతో మొదటి స్థానం సాధిస్తామని చెప్పారు. పవర్‌గ్రిడ్ ఏజీఎం వెంకన్న, సి ఎస్ ఆర్ ద్వారా ప్రజలకు మరింత సహాయం చేస్తామని తెలిపారు. ఆర్డీఓ కేశవ నాయుడు, తాను విద్యార్థి దశ నుండి సేవా కార్యక్రమాలు, రక్తదానంలో పాల్గొంటున్నానని, ఏటా రెండుసార్లు రక్తం దానం చేస్తానని చెప్పారు. రక్తదానానికి ముందుకు రావాలని ప్రజలను కోరారు. అసిస్టెంట్ కమిషనర్ సుందర రాజు, ఈ ఏడాది కూడా రక్తదాన కార్యక్రమాన్ని కొనసాగిస్తామని చెప్పారు. వైస్ ఛైర్మన్ డాక్టర్ జీ.లక్ష్మణ ప్రసాద, రక్త గ్రూపులు, రక్త సంబంధిత వ్యాధుల గురించి వివరించి, త్వరలో ఐ ఆర్ సి ఎస్ థలసేమియా ట్రాన్స్‌ఫ్యూజన్ సౌకర్యం ప్రారంభిస్తుందని తెలిపారు. కార్యక్రమములో వివిధ సంస్థల ప్రతినిధులు, అధికారులు, నాయకులు, స్వచ్ఛంద సేవకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## 'అనంత'లో దివ్యాంగుల "రాష్ట్ర స్థాయి యోగా" గ్రాండ్ సక్సెస్
### - ప్రతి ఒక్కరూ యోగాను రోజు పాటిస్తూ ఆరోగ్యాన్ని బాగుపరచుకోవాలి : జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.
### - ప్రపంచం మొత్తం ఏపీ వైపు చూసేలా సీఎం చంద్రబాబు చేస్తున్నారు : అర్బన్ ఎమ్మెల్యే



ప్రజాభూమి, అనంతపురము

స్థానిక పోలీస్ పెరేడ్ గ్రౌండ్ లో శనివారం ఉదయం దివ్యాంగులతో రాష్ట్రస్థాయి యోగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం గ్రాండ్ సక్సెస్ అయింది. ఈ కార్యక్రమంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ., జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ్ శర్మ, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు జ్యోతి ప్రజ్వలన చేసి యోగాంధ్ర కార్యక్రమం ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్, తదితరులచేత యోగ మాస్టర్ ట్రైనర్స్ యోగాసనాలు వేయించారు. దివ్యాంగులు, పింఛన్ దారులు, వృద్ధులు ఏ విధంగా యోగా చేయాలో యోగా మాస్టర్ ట్రైనర్లు ఆసనాలు వేసి చూపించారు. ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జడ్పి చైర్ పర్సన్, జాయింట్ కలెక్టర్ కూడా ఆసనాలు వేసి దివ్యాంగులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ యోగాను రోజు పాటిస్తూ ఆరోగ్యాన్ని బాగుగా పెట్టుకుందామన్నారు. ప్రతి ఒక్కరికి యోగా ఉపయోగంగా ఉంటుందన్నారు. అనంతలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమం చక్కటి అవగాహనతో ఏర్పాటు చేశామన్నారు. రాష్ట్రస్థాయిలో కార్యక్రమాన్ని అనంతపురంలో ఏర్పాటు చేసినందుకు ముఖ్యమంత్రి చంద్రబాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. దివ్యాంగులు, వికలాంగులు, పింఛన్ దారులు మొత్తం 2300 మంది ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు తెలిపారు. శిక్షణ ఇచ్చిన టీచర్లు, వెల్ఫేర్ అధికారులు అందరూ పెద్ద ఎత్తున ఇక్కడ పాల్గొని విజయవంతం చేశారన్నారు. దివ్యాంగులు ఎవరెవరు ఎలాంటి ఆసనాలు చేయగలుగుతారో.. వాటిపై సూచనలు ఇస్తూ అవగాహన కల్పించడం జరిగిందన్నారు. ఈనెల 21న వరల్డ్ రికార్డ్ లో భాగంగా యోగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇందుకోసం ముందస్తుగానే సన్నాహాలు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి పాల్గొన్న ప్రతి ఒక్కరికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు. అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ మాట్లాడుతూ, ప్రపంచం మొత్తం మన వైపు చూసేలా ఈరోజు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఈనెల 21వ తేదీన విశాఖపట్నంలో దాదాపు 3 లక్షల మందితో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతుల మీదుగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు కార్యక్రమం జరుపుకుంటున్నామన్నారు. అనంతపురంలో దివ్యాంగుల రాష్ట్ర స్థాయి యోగా కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ మాట్లాడుతూ, యోగా అనేది సంస్కృతిలో భాగంగా మనందరికీ లభించిన వరమన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ కమలమ్మ, పలు కార్పొరేషన్ల డైరెక్టర్లు, డిఆర్ఓ ఏ.మాలోల, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, ఆర్డీఓ కేశవనాయుడు, డిఆర్డిఏ పిడి మరియు సమగ్ర శిక్ష ఏపీసి శైలజ, మెప్మా పిడి విశ్వజ్యోతి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఐ.అండ్.పీఆర్ డిఐపిఆర్ఓ గురుస్వామిశెట్టి, బిసి వెల్ఫేర్ డిడి ఖుష్బూ కొఠారి, డిటిడబ్ల్యూఓ రామాంజనేయులు, డిఎండబ్ల్యూఓ రామసుబ్బారెడ్డి, ఆయుష్ డాక్టర్స్ డా.రామ్ కుమార్, డా.లాల్యానాయక్, యోగా గురువులు కృష్ణవేణి, ఆంజనేయులు, ఇంతియాజ్, రాజశేఖర్ రెడ్డి, చలపతి, దివాకర్, చెన్నకేశవులు, రవికుమార్, గురురాజారావు, తహసీల్దార్ హరికుమార్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఆయా శాఖల సిబ్బంది, దివ్యాంగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాలలోకి రక్త దానం చాలా గొప్పది

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం రక్తదాతల దినోత్సవం పురస్కరించుకొని శ్రావణి హాస్పిటల్ నందు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ మార్కాపురం సబ్ బ్రాంచ్ చైర్మన్ డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ ఆధ్వర్యంలో రెడ్ క్రాస్ వ్యవస్థాపకులు జాన్ హెన్రీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, సుమారు 70 సార్లు రక్తాన్ని అందించిన దాత ప్రసాద్కుదుశ్యాలువా,పూలమాలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ చెప్పల్లి కనకదుర్గ మాట్లాడుతూ ప్రాణాపాయ స్థితిలో అవసరమైన రక్తాన్ని అందించి ఎన్నో ప్రాణాలు కాపాడిన రక్తదాతలకు సత్కారం చేయడం ఎంతో ఆనందంగా ఉందని అన్నారు. ప్రతి ఒక్కరు ప్రాణం విలువ తెలుసుకొని ప్రాణ దాత గా రక్త దానం చేయాలని పిలుపునిచ్చారు.రక్తాన్ని దానం చేయుటకు అర్హులైన అందరూ అపోహలను వీడి రక్తాన్ని అందించాలని కోరారు. రక్తం దానం చేయడం వలన మనిషికి మేలే జరుగుతుందే గాని కీడు మాత్రం జరగదని చెప్పారు.అదేవిధంగా రక్తదాత ప్రసాద్ మాట్లాడుతూ నా జీవితంలో సుమారు 70 సార్లు రక్తదానం చేశానని నాకు ఎటువంటి ఇబ్బంది కలగలేదని తెలిపారు. ప్రతి ఒక్కరూ వైద్యుల సలహాతో రక్తాన్ని అందించవచ్చుని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ కమిటీ సభ్యులు బిజెపి కృష్ణారావు, డాక్టర్ శైలజా రెడ్డి, పాల్గొన్నారు

# పిచ్చికుక్కలు స్వైరవిహారం-భయాందోళనలో ప్రజలు

## సమాచారం ఇచ్చిన పట్టించుకోని మునిసిపల్ అధికారులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణంలోని విజయ టాకీస్ సమీపంలో శుక్రవారం ఉదయం పిచ్చికుక్క కలకలం రేపింది. ప్రమాదకరంగా మారిన ఆ కుక్క దాడిలో ఆరుగురు స్థానికులు గాయపడ్డారు. గాయపడిన వారు వెంటనే మున్సిపల్ అధికారులకు సమాచారం ఇవ్వగా, వారు సంబంధిత కుక్కను పట్టుకొని ఇంజక్షన్ వేయించిన తరువాత మళ్లీ విడిచేశారు.అయితే ఇంజక్షన్ తర్వాత కూడా ఆ కుక్క మారక పోవడంతో, మళ్లీ చిన్న పిల్లలపై పడి కరవడానికి ప్రయత్నించడంతో స్థానికులు తీవ్ర ఆగ్రహానికి లోనయ్యారు. జనరక్షణ కోణంలో ఆ కుక్కను చంపాల్సిన పరిస్థితి ఏర్పడింది. పిచ్చికుక్కల వల్ల పిల్లలు బయటకు వెళ్లడానికి భయపడుతుండగా, పెద్దలు కూడా ఆందోళన చెందుతున్నారు.

# జగన్ ఒత్తిడి ఫలితమే తల్లికి వందనం అమలు కార్యక్రమం

## వైసిపి మైనార్టీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మాజీ ముఖ్యమంత్రి వైసీపీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలోని కూటమి సర్కారుపై ఒత్తిడి తేవడం వల్లే తల్లికి వందనం పథకం అమలు చేశారని వైసీపీ నాయకులు సయ్యద్ గౌస్ మోహిద్దీన్ తెలిపారు. జగన్ కూటమి సర్కారుపై ఒత్తిడి తేవకపోతే తల్లికి వందనం పథకం పూర్తిగా నీరుగారి పోయేదని ఆయన వెల్లడించారు. ప్రజా తీర్పును గౌరవిస్తూనే ప్రతిపక్ష నేతగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి తన బాధ్యతను గురుతరంగా నిర్వహించారని ఆయన గుర్తు చేశారు.సంక్షేమ పథకాలు అన్నది ప్రజలకు పరిచయం చేసింది దివంగత సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డిని ఆయన గుర్తు చేశారు. ఆయన తనయుడిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక సంక్షేమ పథకాల దూకుడును కొనసాగించారని గుర్తు చేశారు. చంద్రబాబు ఎప్పుడు అధికారంలోకి వచ్చినా ప్రజా సంక్షేమ పథకాలను గోతిపెడతారని ప్రతిసారి రుజువైందని గుర్తు చేశారు. వైయస్ జగన్ మరోసారి అధికారంలోకి వస్తేనే ప్రజా సంక్షేమ పథకాలు స్థిరంగా ప్రజలకు అందుతాయని ఆయన పేర్కొన్నారు. చంద్రబాబు ఎన్నికలకు ముందు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీల అమలుకు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మునుముందు కూడా పెద్ద ఎత్తున ఒత్తిడి చేయబోతున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు అండగా జగన్ ఉన్నారని తెలిపారు.

# శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని సందర్శించిన బిజెపి నాయకులు

## సౌకర్యాలను మెరుగుపరచాలని కోరిన బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి పివి కృష్ణారావు. బొంతల

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం నడిబొడ్డున వెలసిన శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయాన్ని బిజెపి నియోజకవర్గం ఇంచార్జ్ పివి కృష్ణారావు అధ్యక్షతన తన బృందంతో కలిసి సందర్శించారు. ఎంతో చరిత్ర కలిగిన లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయం ప్రాంగణంలో బాత్రూంలు మరియు వసతి లేక సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందిగా ఉందని గుర్తించారు. స్వామివారిని దర్శించుకునేందుకు రాయలసీమ మరియు ఇతర ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వస్తూ ఉంటారు. స్వామివారిని దర్శించుకునేందుకు వచ్చిన భక్తులకు సౌకర్యాలు లేక రాత్రులు నిద్ర చేయాలంటే ఇబ్బందికరంగానే ఉంటుంది. కావున కార్య నిర్వహణ అధికారి భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన ఏర్పాట్లు చేయాలని బిజెపి నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ, ప్రవీణ్, మద్దెల లక్ష్మీదేవి, దేశ బోయిన శ్రీను, చలువాది మురళి కామేశ్వరరావు తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# జులై 9 వ తారీఖున జరిగే సమ్మెను జయప్రదం చేయండి: సిఐటియు

ప్రజా భూమి ధర్మవరం ప్రతినిధి



జులై 9వ తేదీన జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ ,కో కన్వీనర్ ఆదినారాయణ అంగన్వాడి వర్కర్స్ హెల్పర్స్ యూనియన్ నాయకురాలు డి.చంద్రకళ, మున్సిపల్ కార్మిక సంఘం అధ్యక్షులు ఎం. బాబు పేర్కొన్నారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ కార్యాలయంలో సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, జులై 9 వ తారీఖున సిఐటియు ఇతర ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కార్మిక సమస్యలు పరిష్కారం చేయాలని, ముఖ్యంగా సుప్రీంకోర్టు తీర్పు ప్రకారంగా సమాన పనికి సమానమేతను ఇవ్వాలని, రాజ్యాంగపరంగా కార్మికులకు సంబంధించిన 29 చట్టాలను యధావిధిగా కొనసాగించాలని, నాలుగు కార్మిక కోడ్ రద్దు చేయాలని ,ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని తెలిపారు. కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేయాలని, కనీస వేతనం అమలు చేయాలని ,కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని, కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని , మహిళలు పనిచేసే ప్రదేశాలలో భద్రత ఏర్పాట్లు ఏర్పాటు చేయాలని, దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం 10 గంటలు విధానానికి కంకణం కట్టకనే మన రాష్ట్ర ప్రభుత్వం 10 గంటల పని విధానం అమలు చేయడానికి ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని తెలిపారు. కార్మికులకు న్యాయం జరిగే విధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నాలుగు కార్మిక చట్టాలను రద్దు చేసే వరకు సిఐటి ఆధ్వర్యంలో పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఇటువంటి అనేక రకాల సమస్యల సాధనకై జులై 9 వ తారీఖున దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె లో సంఘటిత అసంఘటిత ప్రతి కార్మికుడు పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపైన ఒత్తిడి పెంచాలని వారు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు ఎస్ హైదర్ వలీ, ఓబులేసు, దీన, జయమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# రథోత్సవంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరుడి అభయం

ప్రజా భూమి, రామచంద్రపురం





తిరుమల తిరుపతి దేవస్థానం అనుబంధ ఆలయమైన అప్పలాయగుంట శ్రీ ప్రసన్న వేంకటేశ్వర స్వామివారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ఉదయం 09.00 గం.లకు లకు శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి వారు రథోత్సవంపై శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి విహరించి భక్తులను అనుగ్రహించారు.


ఉదయం 7 – 8.30 గం.ల మధ్య పుణ్యాహవచనం, నవగ్రహపూజ చేపట్టారు. తదుపరి 8.41 – 8.55 గం.ల మధ్య రథారోహణం, 8.55– 8.58 గం.ల మధ్య రథాగమనం నిర్వహించారు. 09.00 – 10.30 గం.లకు భక్తజనసమోహం మధ్య రథోత్సవం చేపట్టారు. సా. 5.30 – 6.30 గం.ల మధ్య ఊంజల్ సేవ నిర్వహించారు.రాత్రి 07.00 – 08.00 గం.ల మధ్య అశ్వవాహనంపై స్వామి వారు భక్తులను ఆశీర్వదించారు.

**నేడే చక్రస్నానం, ధ్వజావరోహణం** : ఆదివారం ఉదయం 08.00– 9.00 గం.ల మధ్య పల్లకీ ఉత్సవం జరుగనుంది. తదుపరి 9.15 – 10.30 గం.ల వరకు స్నపన తిరుమంజనం చేపడుతారు. అనంతరం ఉదయం 10.30 – 10.45 గం.ల వరకు తీర్థవారి చక్రస్నానం నిర్వహిస్తారు. సాయంత్రం 4.00– 5.00 గం.ల మధ్య శ్రీవారి మాడవీధి ఉత్సవం జరుగుతుంది. రాత్రి 07.00 – 07.30 గం.ల మధ్య ధ్వజావరోహణతో శ్రీ ప్రసన్న వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. వాహన సేవలో టిటిడి డిప్యూటీ ఈవో శ్రీ హరీంద్రనాథ్, ఏఈవో శ్రీ దేవరాజులు, సూపరింటెండెంట్ శ్రీమతి శ్రీవాణి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీ శివకుమార్, అర్చకులు, శ్రీవారి సేవకులు,భక్తులు పాల్గొన్నారు.

# తోటి వేషం అలంకరణలోశ్రీ మిట్ట గంగమ్మనుదర్శించుకున్న భక్తులు..!

ప్రజా భూమి,చంద్రగిరి:





చంద్రగిరి లోని శ్రీ మిట్ట గంగమ్మ ఆలయంలోగంగ జాతర సందర్భంగా, అమ్మవారికి సుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించి,పట్టు వస్త్రములు కట్టి,బంగారు ఆభరణాలు,సువాసనలు వెదజల్లే పుష్పాలతో అలంకరించి,ధూప, దీప, నైవేద్య ,కర్పూరహారతులుఇచ్చి,భక్తులకు దర్శన ఏర్పాటు గావించిరి. శ్రీమిట్ట గంగమ్మ జాతర సందర్భంగా భక్తులు శనివారం సాయంత్రం తోటి వేషం వేసిఅమ్మవారికి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయమునకు వచ్చిన భక్తులకు ఆలయ చైర్మన్ మొక్కల చంద్రశేఖర్ రెడ్డి, అర్చకులు సుబ్బు స్వామి, తీర్థప్రసాదాలు వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో ఉగ్రాణం సుబ్రహ్మణ్యం రెడ్డి,ఆలయ కమిటీ సభ్యులు కాపు వీధి సునీల్,గురుస్వామి తదితరులు పాల్గొన్నారు.

# యువత గట్టిగా ప్రయత్నించి సాధించాలి :డాక్టర్ జి వి సుబ్బారెడ్డి

ప్రజాభూమి, రామచంద్రపురం






జీవితం అపారమైన అవకాశాలు కల్పిస్తుందని యువత అసాధ్యమైన పనులను గట్టిగా ప్రయత్నించి సాధించాలని జె.న్.టి.యు–ఆయిల్ టెక్నాలిజికల్ ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ సంస్థ డైరెక్టర్ ప్రొఫెసర్ జి.వి. సుబ్బారెడ్డి అన్నారు. రామచంద్రపురం మండలం వెంకట్రామాపురం సమీపంలోని సెవెన్ హిల్స్ ఫార?సీ కళాశాల ప్రాంగణంలో శుక్రవారం రోజు ఫార్మా డి చివరి సంవత్సరం విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జె.న్.టి.యు – ఆయిల్ టెక్నాలిజికల్ ఫార్మాస్యూటికల్ రీసెర్చ్ సంస్థ డైరెక్టర్ జి.వి. సుబ్బారెడ్డి మరియు గౌరవ అతిథిగా జె.న్.టి.యు. ఇ.సి. ఇ విభాగ ప్రొఫెసర్ డాక్టర్ ఎస్. చంద్ర మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా చంద్ర మోహన్ రెడ్డి మాట్లాడుతూ నూతన టెక్నాలజీని విద్యార్థులు అవగాహన చేసుకుంటూ ఉండాలని, ఫార్మా రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకుంటున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ యం. నిరంజన్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు అత్యుత్తమ స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న విద్యార్థిని విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా పట్టాలు అందచేశారు. ఈ సందర్భంగా ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కణశాల బోధన సిబ్బంది మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎంఆర్ఓ కార్యాలయంలోమొక్కలు నాటిన బిజెపి..!

ప్రజాభూమి,చంద్రగిరి:




చంద్రగిరి ఎం ఆర్ ఓకార్యాలయంలో మండల బిజెపి ఆధ్వర్యంలో ఎంఆర్ఓ ఆఫీసుఆవరణములో మొక్కలు నాటు కార్యక్రమంనిర్వహించారు. ఈ కార్యక్రమమునకు ముఖ్యఅతిథిగా మాజీ జిల్లా అధ్యక్షులు టి. సుబ్రమణ్య యాదవ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి కే.వెంకట మునిపాల్గొన్నారు.ఈ సందర్భంగా వెంకట ముని మాట్లాడుతూ ఈరోజు ఎక్కడ చూసినా శబ్ద కాలుష్యం, వాతావరణ కాలుష్యం,నీటి కాలుష్యం, ఇలా కాలుష్యంతో కూడినటువంటి వాతావరణంలో ప్రజలునివసిస్తున్నారు.కావున ప్రతి ఒక్కరు మొక్కలు నాటి, పర్యావరణాన్ని రక్షించుకుందామని చెప్పారు. అలాగే ఈ మొక్కలు నాటుకార్యక్రమం చంద్రగిరి మండలంలోని, అన్ని పోలింగ్ బూత్ స్థాయిలో మొక్కలు నాటు కార్యక్రమం చేపట్టాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు సక్కూరు మునిగంగిరెడ్డి, మండల ఉపాధ్యక్షులు మునిరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఇందుశేఖర్, బిజెపి సీనియర్ నాయకులు దొరస్వామి, బిజెపి నాయకులు నవీన్ కుమార్ రెడ్డి , దొరసామ నాయుడు, మోహన్ రాజు, మహిళా మోర్చా సీనియర్ నాయకులు లక్ష్మీదేవి, ఏ ఆర్ ప్రసాద్, సుధాకర్ పాల్గొన్నారు.

# దేశంలో తొలిసారిగా మహిళా సంఘాల సభ్యులకు ర్యాపిడో ఈ-బైక్ లు

## - మెప్మా ఆధ్వర్యంలో బైక్ లను అందజేసిన ఎమ్మెల్యే దగ్గుపాటి, జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా మహిళలు స్వయం ఉపాధి సాధించే విధంగా ప్రభుత్వం ర్యాపిడో ఈ–బైక్ లు అందించే కార్యక్రమాన్ని ప్రారంభించింది. మహిళా సంఘాల సభ్యులకు మెప్మా ఆధ్వర్యంలో శనివారం అనంతపురం నగరంలో పోలీస్ పరేడ్ మైదానంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్, జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ రాపిడో ఈ–బైక్ లు పంపిణీని ప్రారంభించారు. అనంతపురం నగరానికి మొత్తం 250 రాపిడో ఈ బైక్ లు మంజూరు కాగా.. ఇందులో మొదటి విడతగా 20 బైక్ లను మహిళా సంఘాల సభ్యులకు ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ మహిళల స్వయం ఉపాధి సాధించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అనేక కార్యక్రమాలు చేపట్టారన్నారు. ఇందులో భాగంగా మెప్మా ఆధ్వర్యంలో దేశంలోనే తొలిసారిగా రాపిడో ఈ బైక్ లను అందజేసినట్లు తెలిపారు. ఒక్కో బైక్ ఖరీదు లక్ష 23 వేలు కాగా.. డౌన్ పేమెంట్ కింద 18 వేలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. నెలకు రూ.15 నుంచి 18 వేల వరకు ఉపాధి పొందే విధంగా దీనిని రూపొందించారన్నారు. ఇప్పటికే తల్లికి వందనం పేరుతో ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా... అందరికీ 15 వేలు రూపాయలు ఆర్థిక సాయం చేసిందన్నారు. ప్రతి ఒక్కరు దీనిపై సంతోషం వ్యక్తం చేస్తున్నారన్నారు. గతంలో ఇంట్లో ఇంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అమ్మబడి ఇస్తామని చెప్పి మోసం చేశారన్నారు. జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వీ. మాట్లాడుతూ, ప్రభుత్వం నగరాల్లో మహిళా రైడర్ల సేవల్ని ప్రారంభించాలని నిర్ణయించినట్టు తెలిపారు. ఇందులో భాగంగా రాపిడో సంస్థతో ఒప్పందం చేసుకుందన్నారు. స్వయం సహాయక సంఘంలోని సభ్యులకు ఈ ర్యాపిడీ–ఈ బైక్ లు అందజేస్తుందన్నారు. స్వయం సహాయక సంఘ సభ్యులు వారి కుటుంబ సభ్యుల స్థిరమైన జీవనోపాధిని ప్రోత్సహించడానికి స్వయం సహాయక సంఘ సభ్యులకు సాధికారత కల్పించడానికి ఇది ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. బ్యాంక్ నుంచి రుణాలు మంజూరు చేస్తుందన్నారు. కేవలం వెయ్యి రూపాయలు మాత్రమే నెలవారి ఈఎంఐలు ఉంటాయన్నారు. మూడు నెలల కాలానికి నెలకి వేయి రూపాయిల ప్రకారం రాపిడో ప్లాట్ ఫామ్ ఛార్జీలను మాఫీ చేస్తారన్నారు. ఇందులోఎలక్ట్రిక్ ద్విచక్ర చక్రాల వాహనల వలన నామమాత్రపు నిర్వహణ ఛార్జీలు, ఇంధన ఖర్చు ఉండదని, అలాగే పర్యావరణానికి అనుకూలంగా ఉంటుందన్నారు. దీనిని స్వయం సహాయక సంఘాల సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ బాలస్వామి, మెప్మా పీడీ విశ్వ జ్యోతి, డిఆర్డిఏ పిడి శైలజ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ఎస్సీ బీసీ కాలనీలో మద్యపానంపై అవగాహన కార్యక్రమం

## ప్రొవిజనల్ ఎక్సైజ్ అధికారులచే మహిళలకు సూచనలు

ప్రజాభూమి మార్కాపురం





మార్కాపురం పట్టణంలోని ఎస్సీబీసీ కాలనీలో ఉన్న వెలుగు కార్యాలయంలో ప్రొవిజనల్ ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో మద్యపానంపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఒంగోలు డిపిఓ షేక్ అయేషాబేగం మాట్లాడుతూ,కుటుంబ శ్రేయస్సు కోసం మహిళల దృష్టి ఎంతో అవసరమని వివరించారు.ఆమె మాట్లాడుతూ, మద్యపానం, గంజాయి, ఇతర చెడు అలవాట్లు కుటుంబాలను నాశనం చేస్తాయని, అలాంటి అలవాట్లలో పడ్డ కుటుంబ సభ్యులను శాంతిగా, తల్లిదండ్రులుగా మారుస్తూ మాట్లాడి మార్గదర్శనం చేయాలని సూచించారు. పిల్లలు స్కూల్ నుంచి వచ్చిన తర్వాత వారి బ్యాగులు, పుస్తకాలు, ప్రవర్తనను గమనించాలని, వారు ఎవరితో తిరుగుతున్నారు, వారి స్నేహితుల ప్రభావం ఎలా ఉందో తల్లిదండ్రులు జాగ్రత్తగా చూడాలని సూచించారు.మద్యపానానికి బానిసైన వ్యక్తులను అవసరమైతే రీ–ఎడక్షన్ కేంద్రాల్లో చేర్చవచ్చని, లేకుంటే వారి విషయాన్ని ప్రొవిజనల్ ఎక్సైజ్ సీఐకు తెలియజేస్తే ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉచిత పునరావాస కేంద్రాల్లో చేర్పించబడతారని ఆమె స్పష్టం చేశారు.

Printed by MOHANEESWAR PUBLICATIONS Published by ANKIREDDYPALLE RAMAMOHAN REDDY on behalf of ANKIREDDYPALLE RAMAMOHAN REDDY , printed at West Godavari and published at D. No.11-12-124, Nawabpetcolony,3rd Division, Eluru editor ANKIREDDYPALLE RAMAMOHAN REDDY RNI NO:APTEL/25/A1219 Phone No. Cell : 9502116677